ప్రో: పడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పోచమ్మమైదాన్ చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 33 | వెల : 4 | గురువారం 16 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# నౌకాదళం మరింత బలోపేతం

## యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ



**ముంబయి,జనవరి15:** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధ నౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం. ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

## 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

### ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు



**వాషింగ్టన్,జనవరి15:** అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైడెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్‌బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు.

## కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

### మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి

**న్యూఢిల్లీ,జనవరి15:** మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది.



దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వ్లగ్గ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు.

## మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి

### రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా

#### కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,జనవరి15:** అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్ధాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు.

## బిఆర్ఎస్ కాదు..బిఆర్ఎస్ఎస్

## గులాబీ పార్టీపై రేవంత్ వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ,జనవరి15:** బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండ బద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్ర్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు.

నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు.

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

### పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు



**ప్రయాగ్‌రాజ్,జనవరి15:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేది కగా ప్రారంభమైన 'మహా కుంభమేళా' కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మంగళవారం మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్య స్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్య స్నానాలు ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడి ంచింది. కుంభమేళా సమయంలో పుణ్యస్నా నాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూ హిక స్నానాలు ఆచరిస్తారు. కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు. ఈ క్రమం లోనే మంగళవారం ఒంట నిండా భస్మాన్ని పూసు కుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని డమరుక నాదాల నడుమ వేలమంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు.

తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచ రించారు. మహా కుంభమేళాలో 13 అఖాడాలు పాల్గొంటున్నాయి. మరోవైపు.. హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ

## నూతన కార్యాలయం ప్రారంభం



**న్యూఢిల్లీ,జనవరి 15** :ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. 9 కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో ఈ నూతన కార్యాల యాన్ని నిర్మించారు. కొత్త కార్యాల యా న్ని పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభించారు. కొత్త భవనానికి 'ఇందిరా గాంధీ భవన్'గా పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల చీఫ్‌లు మొత్తం 400 మంది లీడర్లు పాల్గొన్నారు. కాగా, గత ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డు 24వ నెంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగాయి. అయితే, ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అందుకు అనుగుణంగా అన్ని పార్టీలు సొంత భవనాలను నిర్మించుకుంటున్నాయి. ఇక 2008లో దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన భవన నిర్మాణానికి కేంద్రం స్థలం కేటాయించింది. దీంతో 2009లో కార్యాలయం నిర్మాణ పనులు మొదలు పెట్టగా.. 15 ఏళ్లుగా ఈ నిర్మాణ పనులు సాగాయి.

## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

### తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ట్ సంజయ్ పాల్ నియామకం



**న్యూఢిల్లీ,జనవరి15:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకో ర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు.

## కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం

### కుటుంబ సమేతంగా వచ్చిన రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,జనవరి15:** ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. గురు, శుక్రవారం రెండ్రోజులపాటు ఢిల్లీలోనే ఉంటారు. అనంతరం విదేశీ పర్యటనకు బయలుదేరి వెళతారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపై వారితో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి వారితో మాట్లాడనున్నారు. కేంద్రమంత్రులను కలిసే సమయంలో సీఎం వెంట ఆయా శాఖల రాష్ట్ర మంత్రులు ఉంటారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి

**రామగిరి కోట ను టూరిజం హబ్ గా మార్చండి..**
**కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి...**




**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -15( న్యూస్ 9):** కాళేశ్వరం ,మంథని, రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవాలయం, రామగిరి కోటలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి అని కోరారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు

**జనగామ రవికుమార్**



**మంథని, జనవరి -15 (న్యూస్ 9):** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలు బిఎస్పి పార్టీ నాయకులు బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ....రాబోయే రోజుల్లో బహుజన వర్గాల ప్రజలు మాయావతిని ప్రధానిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఐరుకిల్ల రాజనర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నర్ర గోపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బోదాల, పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు గోట్టె రాజు, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోయిని దుర్గయ్య, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ ఐరుకిల్ల కనుకయ్య, అధ్యక్షులు జనగామ లింగయ్య, పెద్దపల్లి నియోజకవర్గ కార్యదర్శి సాతిరి అనిల్, మలహర్ రావు మండల అధ్యక్షులు నక్క మహేష్, ఎస్ సంపత్, మంథని నియోజకవర్గ సీనియర్ నాయకులు ఐరుగురాల సదానందం, మల్లారపు రవిందర్, రామగిరి మండల అధ్యక్షులు రేణికుంట్ల మల్లేష్, బూడిద సంజి, మంథని నియోజకవర్గనాయకులు రామన్న, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, బీఎవిపి జిల్లా నాయకులు మచ్చ రాహుల్ ఐరుగురాల సాగర్, రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు మాహంకాళి మహేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులురు రామిళ్ళ శరద్, గోదవరిఖని పట్టణ అధ్యక్షులు సిరికొండ సది, నీలం గణేష్, తాండ్ర శంకర్ తాండ్ర శంకర్, జనగామ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం లో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్



**మంథని, జనవరి -15 (న్యూస్ 9):** హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం మంథని మండలం నాగారం గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి గోదావరిఖనికి చెందిన పరిషి టీం, ద్వితీయ బహుమతి జిజి 8 ఇంక్లైన్ కాలనీ వారు గెలుపొందారు. ఎస్ ఆర్ కె వాటర్ ప్యూరిఫై, తను ఆఫ్ సెట్ ప్రింటర్స్, బెల్లంకొండ దయాకర్ రెడ్డిలు టోర్నమెంట్ కు సహకారం చేశారు. మంథని ఏఎస్ఐ మల్లేశం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ పెద్దలు, ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అర్హులకు అందాలి : నగర మేయర్ గుండు సుధారాణి

**సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి**
**జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి**
**లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**
**బృందాలు,అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేయాలి**




**జిడబ్ల్యూ ఎంసీ, 15 జనవరి 2025**
కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేతో కలసి వార్డు ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో జనవరి 26న అమలు చేయనున్న లబ్ధిదారుల సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు)లివిధివిధానాలపై సమీక్షించిన మేయర్ సందేహాలు నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1980, మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అర్హులకు అందేలా నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అంకితభావంతో కృషి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదేశించారు.బుధవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేతో కలసి వార్డు ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల (రైతు భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు) విధివిధానాలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై మేయర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26 ప్రారంభించనున్న నేపథ్యంలో జిడబ్ల్యూఎంసీ వ్యాప్తంగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో నియమించిన వార్డు ప్రత్యేక అధికారులు, బృందాలు సానుకూల దృక్పథంతో, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేసి, 21 నుంచి 25 వరకు నిర్వహించే వార్డు సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, వార్డు సభల్లో వచ్చే ఫిర్యాదులపై స్వీకరించాలని, వార్డు సభల నిర్వహణ తేదీలను ఆయా వార్డులో ముందస్తుగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజాపాలన లో దరకాస్తు చేసుకొని వారి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. సందేహాలు నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్1800 425 1980, మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు చేసినట్లు మేయర్ తెలిపారుజిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, ఇందిరమ్మ ఇండ్ల పథక నోడల్ అధికారి డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ ఆయా పథకాల క్షేత్ర స్థాయిలో సర్వే, పరిశీలన కొరకు నియమించిన బృందాలు అత్యంత పారదర్శకంగాజవాబుదారీగా నిర్వహించాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం సాయంత్రం లోగా పూర్తి కావాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తూ చ తప్పకుండా పాటిస్తూ లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం పరిశీలన జరగాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పుష్పలత, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, పన్నుల అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ నాగేశ్వర రావు, సర్వే బృందాలు, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

**గ్రామ సభల ద్వారా తుది లబ్ధిదారుల ఎంపిక...**
**జనవరి 26 నుండి 4 నూతన పథకాల అమలు...**
**వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు...**
**ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం...**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు**



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -15 ( న్యూస్ 9):** అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని లోని శ్రీ లక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుండి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభ ల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభ ల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ , సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగుల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి సదరు లబ్ధిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుండి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపీ వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలను మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాను ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల (ప్రొసీడింగ్స్) పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఐడీపీ సీతవో , జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎం .పి .యల్ - 4 బహుమతుల ప్రధానోత్సవము




**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల. సుధాకర్**



**ఇబ్రహీంపట్నం :** యాచారం మండలము మల్కీజ్ గూడ గ్రామము లో సంక్రాతి పండుగ సందర్భంగా .. మల్కీజ్ గూడ ప్రీమియర్ లీగ్ - 4 ( ఎం. పి .ఎల్ - 4) క్రికెట్ టోర్నమెంట్ ను ఈ నెల 12 న ఆదివారము రోజు ప్రారంభించగా., ఈరోజు చివరి రోజు ముగింపుగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమములో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల . సుధాకర్ . ఈ సందర్భంగా వన్ ఆఫ్ ది ప్రొచైజర్ వరికుప్పల . సుధాకర్ గారు మాట్లాడుతూ .. ఈ సంక్రాతి పండుగ సందర్భంగా మన గ్రామము లో ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న నిర్వాహకులకు / ఆర్గనైజర్ కి మరియు ప్రాంచైసర్ కి డోనర్స్ కి తన అభినందనలు తెలియచేయడం జరిగింది. అదేవిధంగా ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో విజేత గ నిలిచిన కొత్తపల్లి రంగారెడ్డి టీమ్ సభ్యులకు మరియు రన్నరప్ గా నిలిచిన వరికుప్పల. మల్లేష్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఆటగాడికి తన అభినందనలు తెలియచేయడం జరిగింది . గ్రామీణ క్రీడాకారుల్లో యువకులలో క్రీడా స్ఫూర్తి వెల్లివిరుస్తుందని , వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఇలాంటి క్రీడలు ఎంతో అవసరాన్నారు. గ్రామం లో ఆటలలో ప్రతిభ వంతులైన యువకులను గుర్తించి వారికి నాయకులూ దాతలు వారిని పై స్థాయికి తీసుకు వెళ్లేందుకు దోహదపడాలన్నారు . వారికి తగిన ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. గ్రామములో యువకులకు స్పోర్ట్స్ గ్రౌండ్ తప్పనిసరి ఉండాలని ప్రతి యువకుడికి ఆటలాడికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ నాయకులు %G% పెద్దల సహాయముతో అందరూ కలసి స్థలము ఏర్పాటుచేసుకుని ,స్పోర్ట్స్ గ్రౌండ్ ని నిర్మించుకోవలన్నారు . ప్రభుత్వం తరుపున ఏ సహాయ సహకారాలు %G% నిధులు కావాలన్న స్థానిక గౌరవ ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారం ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను %G% క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని అనిపిస్తున్నారని యువకులు బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు సంపాదించాలని అన్ని రంగాలలో రాణించాలని సూచించారు . ఈయొక్క కార్యక్రమము లో ప్రొచైజర్ మాజీ సర్పంచ్ చీర .యాదమ్మ శేఖర్ , మాజీ ఎంపీటీసీ దేరంగుల. శారదా శంకర్ , కె. జంగారెడ్డి, జి .ప్రవీణ్ రెడ్డి , బోద .మధు ,వి .జీవన్, సి. హెచ్ . బాలకృష్ణ , వి .మల్లేష్ , జి .రమేష్, మరియు డోనర్స్ బోద. అబ్బయ్య , డి. రామకృష్ణ , పోలె .శేఖర్ ,వీర.మహేష్ , బోద.రవి , ఎస్ .దవలయ్య ,ఎస్ .వి .వెంకటేష్ , కె.వి. రాఘవేందర్ ,వి అశోక్ గౌడ్ , జి .జంగారెడ్డి పాల్గొన్నారు ,,నిర్వాహకులు వి. రాజు ,%G% వి .మల్లేష్ , ఏ.రాజు , ఏ . జగన్ , వి .సురేష్ , వి. సతీష్ , ఎం.సాయి కోటి , మరియు గ్రామ పెద్దలు ,నాయకులు %G% యువకులు అయినా మాజీ సర్పంచ్ గుండెల్లి.మల్లేష్ ,మాజీ ఉప సర్పంచ్ జి. వెంకట్ రెడ్డి , నాయకులు ఆర్ .వెంకటేష్ యాదవ్ ,వి .సాయిబాబు, ఏ. రవి ,ఏ . శ్రీశైలం , బెల్లి లింగయ్య యాదవ్ , బెల్లి . భీమగ్గిని యాదవ్ ,వి .రాజు ,వి. అజయ్ , డి .పాండు , కె.వి .మల్లేష్ , వి. యాదగిరి ,డి. స్వామినాథ్ ఇంకా తదితర ఆటగాళ్లు పాల్గొనడము జరిగింది.

## శ్రీశైలం టోల్‌గేట్ వద్ద ఆలయ సిబ్బంది చేతివాటం.. 8 మందిని సస్పెన్షన్ చేసిన ఈవో




**అమరావతి :** నంద్యాల జిల్లా శ్రీశైల మహా క్షేత్రం టోల్‌గేట్ వద్ద ఉన్న సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో 8 మందిపై వేటు పడింది. టోల్‌గేట్‌లో ఉండాల్సిన డబ్బు కంటే అధికంగా డబ్బు ఉన్నట్లు ఈవో గుర్తించి వారిపై సస్పెన్షన్ వేటువేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే టోల్‌గేట్ వద్ద వాహనదారుల నుంచి రుసుము వసూలు చేస్తారు. ఈ నెల 5న దేవస్థానం అధికారులు టోల్‌గేట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అయితే సిబ్బంది వద్ద ఉండాల్సిన డబ్బుకంటే అధికంగా డబ్బు ఉన్నట్లు గుర్తించి విచారణ చేపట్టారు. విచారణ నివేది కను ఆలయ ఈవో శ్రీనివాసరావు పరిశీలించి 8 మందిపై చర్యలు తీసుకున్నారు. టోల్‌గేట్‌లో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఉద్యోగి ఎం రామకృష్ణుడుతోపాటు కాంట్రాక్టు సిబ్బంది జి మల్లికార్జున రెడ్డి, బి నాగ పరమేశ్వరుడు, ఎన్ గోవిందు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మల్లికార్జున రెడ్డి, బీఆర్ మల్లేశ్వర్ రెడ్డి, డైలీ వేజ్ సిబ్బంది , టోల్‌గేట్ ఇన్‌చార్జి అధికారి శ్రీనివాసరావుని వీ ధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . వారి స్థానంలో ఇతర సిబ్బందిని నియమించారు.

## చైనీస్ మాంజాపై హైదరాబాద్ సీపీ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా లభ్యమవుతున్న చైనీస్ మాంజాపై నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనీస్ మాంజాను స్థానికంగా తయారు చేయడం వల్లే పెద్ద మొత్తంలో లభ్యమవుతుందని తెలిపారు. ఈ -కామర్స్ వెబ్‌సైట్‌లో ఆర్డర్ చేసుకుంటే ఇంటికే వస్తుందన్నారు. ఈ క్రమంలో త్వరలోనే ఈ-కామర్స్ గోదాములపై కూడా సోదాలు చేస్తామని సీపీ తెలిపారు. గోదాముల నిర్వాహకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి.. కీలక సూచలే జారీ చేస్తామన్నారు. చైనీస్ మాంజా వినియోగాన్ని అరికట్టడంలో ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే సాధ్యమవుతుందని సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. పోలీసు కానిస్టేబుల్ మెడకు తీవ్ర గాయంలంగర్‌హౌజ్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఓ కానిస్టేబుల్ మెడకు చైనా మాంజా తగిలి తీవ్ర గాయమైంది. నిన్న తన విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా నారాయణగూడ ఫ్లై ఓవర్ మీద ఈ ఘటన చోటు చేసుకుంది. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న కానిస్టేబుల్‌ను గమనించిన వాహనదారులు.. తక్షణమే ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్.. భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ




**న్యూఢిల్లీ:** భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

## హెల్మెట్ పెట్టుకోలేదని పెట్రోల్ పోయని సిబ్బంది.. లైన్‌మెన్ ఏం చేశాడంటే..



**హైదరాబాద్ :** రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్ ఇటీవలే 'నో హెల్మెట్, నో పెట్రోల్' రూల్‌ను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. కొత్త ఏడాది నుంచి ఈ నిబంధనను రాష్ట్రంలో అమలు చేస్తోంది. ఈ నిబంధన ప్రకారం.. హెల్మెట్ పెట్టుకోకుండా వచ్చిన వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ పెట్రోల్ పోయెద్దంటూ ఫ్యూయల్ యాజమానులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీంతో బంక్ సిబ్బంది కూడా ఈ రూల్‌ను కచ్చితంగా పాటిస్తున్నారు. ఈ క్రమంలో ఈ కొత్త రూల్ కారణంగా ఓ పెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. విద్యుత్ విభాగంలో లైన్‌మెన్‌గా పనిచే స్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో అతను హెల్మెట్ పెట్టు కోలేదు. దీంతో అతడికి పెట్రోల్ పోసేందుకు బంక్ సిబ్బంది నిరాకరించారు. శిరస్త్రాణం లేకుం టే పెట్రోల్ పోయొద్దని తమకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయంటూ చెప్పారు. దీంతో ఆగ్రహించిన సదరు లైన్ మెన్ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌పైకి ఎక్కి బంక్‌కు విద్యుత్ నిలిపివేశారు.

## మరో మూడు రోజుల్లో పెళ్లి.. కూతురును కాల్చిచంపిన తండ్రి



**మధ్యప్రదేశ్ :** ఈ నెల 18న అంటే మరో మూడు రోజుల్లో ఆమె పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన కూతురును ఆమె తండ్రే అత్యంత కిరాతకంగా కాల్చిచంపాడు. మధ్య ప్రదేశ్ లోని గ్వాలియర్ పట్టణం మంగళవారం మధ్యాహ్నం ఈ దారుణ ఘటన జరిగింది. పోలీస్ అధికారులు, పంచాయతీ పెద్దలు చూస్తుండగానే ఈ ఘటన చోటుచేసుకుంది. దేశవాలీ తుపాకులతో తండ్రి, మరో వ్యక్తి జరిపిన కాల్పుల్లో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. వివరాల్లోకి వెళ్తే.. గ్వాలియర్‌లోని గోలా కా మందిర్ ఏరియాకు చెందిన మహేశ్ గుర్జర్‌కు 20 ఏళ్ల కూతురు తనూ గుర్జర్ ఉంది. ఈ నెల 18న ఆమెకు పెళ్లి నిశ్చయించారు. అయితే తనూ గుర్జర్‌కు ఆ పెళ్లి ఇష్టం లేదు. తాను ప్రేమించిన విక్కీ అనే వ్యక్తినే పెళ్లి చేసుకుంటానని ఆమె పట్టుబట్టింది. దాంతో గత కొన్ని రోజులుగా కుటుంబసభ్యులు తనూను ఇంట్లో బంధించి కొట్టారు. తప్పించుకుని బయటకు వచ్చిన ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టింది. తన కుటుంబం తనకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నదని, వారి నుంచి తనకు ప్రాణ హాని ఉన్నదని ఆ పోస్టులో పేర్కొన్నది. ఈ పోస్టు వైరల్ కావడంతో పోలీసులు ఆ గ్రామానికి చేరుకున్నారు.

# ఆ సీఎం ఆస్తుల విలువ ఎంతో తెలుసా..? అఫిడవిట్‌లో కీలక అంశాలు



**న్యూఢిల్లీ:** ఇదిలా ఉండగా.. మంగళవారం ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారికి అఫిడవిట్ అందజేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నది. ఎన్నికల్లో ప్రధానంగా ఆప్, బీజేపీ పోటీ పడుతున్నాయి. ఈ రెండు పార్టీల మధ్యే నువ్వా నేనా అన్నట్లుగా సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శల దాడులు పెంచారు. రెండు పార్టీలు కూడా ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే లక్ష్యంతోనే తమ ప్రచారాన్ని సాగిస్తున్నాయి. గత 25 ఏళ్లుగా ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోలేకపోతున్న బీజేపీ.. ఈసారి చాన్స్ మిస్ చేసుకోవద్దనే టార్గెట్‌తో ఉన్నది. ఇదిలా ఉండగా.. మంగళవారం ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారికి అఫిడవిట్ అందజేశారు. ఈ అఫిడవిట్ ప్రకారం.. అతిషి మొత్తం ఆస్తుల విలువ రూ.76.93 లక్షలుగా ఉంది. అతిషి సంపద గత ఐదేళ్లలో 28.66 శాతం పెరిగిందని, ఆమెకు సొంత కారు లేదా మరే ఇతర వాహనం కూడా లేదని పేర్కొన్నారు. ఎలాంటి స్థిరాస్తి కానీ.. బంగ్లా, ఫ్లాట్ కానీ లేవని తెలిపారు. ఇక ఆభరణాల విషయానికి వస్తే 10 గ్రాముల బంగారం మాత్రమే ఉన్నట్లు అఫిడవిట్‌లో వెల్లడించారు. తన వద్ద రూ.30వేల నగదు ఉందని, మూడు బ్యాంకు ఖాతాలు ఉన్నాయని అతిషి తెలిపారు. ఫ్లైఓవర్ మార్కెట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫెన్స్ కాలనీ బ్రాంచ్‌లోని పొదుపు ఖాతాలో రూ.19,93,512, ఎఫ్‌డీలో రూ.32,85,459 ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే.. ఐసీఐసీఐ బ్యాంక్ భోగల్ బ్రాంచ్‌లోని పొదుపు ఖాతాలో రూ.15,10,790, ఎఫ్‌డీలో రూ.7,53,613 ఉన్నట్లు తెలిపారు. వీటితోపాటు ఐసీఐసీఐ బ్యాంక్‌కు చెందిన కల్కాజీ మెయిన్‌రోడ్ బ్రాంచ్ సేవింగ్స్ ఖాతాలో రూ.20 వేలు ఉన్నట్లు వెల్లడించారు. 2020లో అతిషిపై క్రిమినల్ పరువు నష్టం కేసు పెండింగులో ఉంది. ఇప్పుడు మరో కేసు కూడా నమోదైంది. అతిషిపై మొదటి క్రిమినల్ కేసు 2019లో నమోదైంది.. 2024లో రెండో కేసు నమోదైంది. అయితే.. ఇప్పటివరకు ఆమెకు ఎలాంటి శిక్ష మాత్రం పడలేదు. అతిషి తన పూర్తిపేరును అతిషి మర్లెనా అని రాసుకొచ్చారు. ఇంతకుముందు కూడా ఆమెను అదే పేరుతో పిలిచేవారు. ఇటీవల అతిషి అని పిలుస్తున్నారు. ఆమె ఇంటి పేరుపై వివాదం నెలకొనడంతో ప్రతిపక్షాలు దానిపైనా ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 2020లో ఆమె తాను త్రిప్తా వాహి కుమార్తె అని రాశారు. జంగ్‌పురా ఎక్స్‌టెన్షన్ చిరునామాను ఇచ్చారు. ఈసారి మాత్రం తాను విజయ్‌కుమార్ సిన్హా కుమార్తెగా రాసి.. కల్కాజీ చిరుమానాను ఇచ్చారు. గత ఎన్నికల్లో జీవిత భాగస్వామి కాలంలో అతిషి ప్రవీణ్ సింగ్ పేరును సమ్పించారు. ఈసారి మాత్రం అందులో 'నిల్' అని రాయడం గమనార్హం.

# అటు అధికారం పాయె ఇటు కటకటాలపాలాయె.. ఎమర్జెన్సీ ఎంత పని చేసింది?



**న్యూఢిల్లీ:** ఎమర్జెన్సీ ప్రకటించి ఊహించని స్థాయిలో పెను సమస్యలు తెచ్చుకున్న దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. గతేడాది డిసెంబర్ లో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ మార్షల్ లా విధించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ ఆయన ఈ పనికి పూనుకున్నారు. అయితే.. ఈ నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో.. తన ప్రకటనను విరమించుకున్నప్పటికీ.. తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలూ డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ మార్షల్ లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. ఈ మేరకు పార్లమెంట్ లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా.. ఈ తీర్మానానికి 204 మంది అనుకూలంగా.. 85 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ఆయన అధ్యక్ష అధికారాలు కోల్పోవాల్సి వచ్చింది. అది అక్కడితో అయిపోలేదు. ఎమర్జెన్సీ మార్షల్ లా అమలుచేసిన నేపథ్యంలో దానిపై విచారించేందుకు దర్యాప్తు అధికారులు పలుమార్లు సమన్లు జారీ చేశారు. వాటికి ఆయన స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించారు అధికారులు. దీంతో.. ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అవును... ఎమర్జెన్సీ ప్రకటించి ఊహించని స్థాయిలో పెను సమస్యలు తెచ్చుకున్న దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ ఒక్క నిర్ణయంతో అటు అధ్యక్ష అధికారాలు కోల్పోయిన ఆయన.. ఇటు తాజాగా అరెస్ట్ అయ్యిన పరిస్థితి నెలకొంది. మార్షల్ లా విధించి చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా... బుధవారం తెల్లవారుజామున వందలాది మంది దర్యాప్తు అధికారులు అధ్యక్ష నివాసానికి చేరుకున్నారు. ఈ సమయంలో వారిని అధ్యక్ష భద్రతా దళాలు అడ్డుకున్నాయి. అయితే.. కాసేపటికే ప్రతిష్టంభన తొలగిన అనంతరం.. అధ్యక్ష నివాసంలోకి వెళ్లిన దర్యాప్తు అధికారులు.. యూన్ సుక్ యోల్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం భారీ భద్రత నడుమ అక్కడ నుంచి తరలించారు. వాస్తవానికి గతంలోనే ఓ సారి యూన్ సుక్ యోల్ ను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే. అయితే అప్పుడు పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నేడు భద్రతను కట్టుదిట్టం చేశారు.

# క్యాన్సర్ నుంచి బయటపడ్డట్లు ప్రకటించిన యువరాణి!



**హైదరాబాద్ :** ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్.. తాను ఇబ్బంది పడిన సమయంలో వారి నుంచి తనకు అందిన సహాయ సహకారాలు అమూల్యమైనవి, అసాధారణమైనవని తెలిపారు. క్యాన్సర్ బారిన పడి బయటపడటం ఓ భారీ యుద్ధం చేసినదానితో సమానమని.. ఈ పోరాటంలో ఎంతో మానసిక, శరీరక ఒత్తిడి ఉంటుందని అంటారు. ఈ సమయంలో బ్రిటన్ యువరాజు విలియమ్ సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ ఓ కీలక ప్రకటన చేశారు. ఇందులో భాగంగా.. తాను క్యాన్సర్ నుంచి బయటపడినట్లు తెలిపారు. అవును... గత ఏడాది మార్చిలో తాను క్యాన్సర్ బారిన పడినట్లు ప్రకటించారు కేట్. అప్పటి నుంచి ఆమె ప్రజా జీవితానికి దూరంగా ఉంటూ ఆస్పత్రిలో పలు దశల వారీగా కీమోథెరపీ చేయించుకున్నారు. ఈ సమయంలో తాను క్యాన్సర్ నుంచి బయటపడ్డట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... గత ఏడాది తాను చికిత్స తీసుకుంటున్న సమయంలో ఆస్పత్రి సిబ్బంది తనను చాలా బాగా చూసుకున్నారని చెబుతూ.. వారందరికీ ధన్యవాదాలు తెలిపిన ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్.. తాను ఇబ్బంది పడిన సమయంలో వారి నుంచి తనకు అందిన సహాయ సహకారాలు అమూల్యమైనవి, అసాధారణమైనవని తెలిపారు. ఈ సందర్భంగా... రాయల్ మార్స్ డెన్ ఆసుపత్రి సంయుక్త పోషకురాలిగా కొత్త పాత్రలోకి మారినట్లు తెలిపిన ఆమె... ఆస్పత్రి పరిశోధనలకు మద్దతు ఇవ్వడంతోపాటు రోగి, వారి కుటుంబ శ్రేయస్సును ప్రోత్సహించడం.. ఎక్కువమంది ప్రాణాలను నిలబెట్టడం, క్యాన్సర్ బారిన పడిన వారందరిని అభిప్రాయాలను మారుస్తాను అన్న నమ్మకం ఉందని వెల్లడించారు. ఈ సమయంలో.. క్యాన్సర్ నుంచి బయటపడినందుకు తనకు ఎంతో ఉపశమనంగా ఉందని చెప్పిన కేట్.. ఇకపై పూర్తిగా కోలుకోవడంపైనే దృష్టి సారిస్తానని అన్నారు. అయితే.. మునుపటిలా సాధారణ స్థితికి రావడానికి కొంచెం సమయం పడుతుందని అన్నారు. ఇక నుంచి కొత్త ఏడాదిలో చేయాల్సిన పనులపై దృష్టి సారిస్తానని అన్నారు. ఈ నేపథ్యంలోనే... ఇన్ని రోజులు తనకు మద్దతుగా ఉన్న ప్రతిఒక్కరిగా ధన్యవాదాలు తెలిపారు కేట్ మిడిల్టన్. కాగా... కేట్ చికిత్స పొందిన రాయల్ మర్స్ డెన్ ఆస్పత్రికి విలియమ్ దంపతులు దాతలుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే విలియమ్ దంపతులు ఆస్పత్రికి వెళ్లి, చికిత్స తీసుకుంటున్న రోగులను పరామర్శించారు.

# రష్యా యుద్ధంలో భారతీయుడు మృతి... కేంద్రం సీరియస్ డిమాండ్!



**న్యూఢిల్లీ:** ఇదే సమయంలో.. బినిల్ సమీప బంధువు టీకే జైన్ (27)కు గాయాలయ్యాయి. బినిల్ చనిపోయిన విషయాన్ని మాస్కోలోని భారత రాయబార కార్యాలయం తెలియజేసిందని అతడి బంధువులు తెలిపారు. రష్యా సైన్యంలో పనిచేస్తున్న కేరళకు చెందిన టీబీ బినిల్ (32) అనే యువకుడు మరణించారు. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ తీవ్రంగా పరిగణించింది. ఇదే సమయంలో.. బినీల్ సమీప బంధువు టీకే జైన్ (27)కు గాయాలయ్యాయి. బినిల్ చనిపోయిన విషయాన్ని మాస్కోలోని భారత రాయబార కార్యాలయం తెలియజేసిందని అతడి బంధువులు తెలిపారు. ఈ విషయం తెలిసి బినిల్ భార్య షాక్ కు గురయ్యారని అంటూన్నారు. ఆయనను రష్యా నుంచి సేఫ్ గా తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్న సమయంలోనే ఈ విషాద వార్త వినాల్సి వచ్చిందని వాపోయారు. బినిల్ మృతిచెందడాన్ని భారత విదేశాంగశాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా... బినిల్ మృతి చెందిన విషయాన్ని అటు మాస్కో లోని రష్యన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. ఇటు ఢిల్లీలోని రష్యన్ రాయబార కార్యాలయ్యం అధికారులతోనూ మాట్లాడామని.. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా మిగిలిన భారతీయులను అక్కడ నుంచి పంపించాలని డిమాండ్ చేసినట్లు తెలిపింది. ఇదే సమయంలో బినిల్ మృతి పట్ల కేంద్ర విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ సంతాపం ప్రకటించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 2 రాష్ట్రాలకు కల్లక్కడల్ ముప్పు.. ఇదెంత డేంజర్ అంటే?



**తమిళనాడు :**హిందూ మహాసముంద్రంలోని దక్షిణ భాగంలో కొన్నిసార్లు వీచే బలమైన గాలులే సముద్రం ఇలా అకస్మాత్తుగా ఉప్పొంగడానికి కారణంగా చెబుతారు.కేరళ.. తమిళనాడు రాష్ట్రాలకు కల్లక్కడల్ ముప్పు పొంచి ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఒకటి ఆయా రాష్ట్రాలను హెచ్చరించింది. వాయుగుండం.. తుపాను.. పెను తుపాను.. సునామీ లాంటివి అందరూ విని ఉంటారు. మరి.. ఈ కల్లక్కడల్ అంటే మిటి? అన్న విషయంలోకి వెళితే..సముద్రంలో హటాత స్తుగా సంభవించే మార్పుగా అభివర్ణిస్తారు. ఒక బందిపోటులా దూసుకు వస్తుందని చెప్పాలి. సముద్రం ఒక బందిపోటులా దూసుకొచ్చే తీరును కల్లక్కడల్ గా పేర్కొంటారు. ఎలాంటి వార్నింగ్ లేకుండా గాలులు వీయటాన్ని కల్లక్కడల్ గా పిలుస్తుంటారు.హిందూ మహాసవ ముంద్రంలోని దక్షిణ భాగంలో కొన్నిసార్లు వీచే బలమైన గాలులే సముద్రం ఇలా అకస్మాత్తుగా ఉప్పొంగడానికి కారణంగా చెబుతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి సూచన.. వార్నింగ్ ఇవ్వకుండా వీచే బలమైన గాలులుగా దీన్ని చెప్పాలి. స్థానికంగా దీన్ని కల్లక్కడల్ గా వ్యవహరిస్తారు. జనవరి 15 రాత్రి అకస్మాత్తుగా సముద్రంలో వచ్చే ఉప్పెన కారణంగా బలమైన అలలు ఎగిసిపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.తీరంలోని వివిధ ప్రాంతాల్లో 0.5 మీటర్ల నుంచి ఒక మీటర్ మేర అలల తాకిడి ఉంటుందని.. సముద్ర ఉప్పెన ముప్పు పొంచి ఉన్నట్లుగా ఇండియన్ నేషనల్ ఫర్ ఓసియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కేరళ విపత్తు ప్రతిస్పందన నిర్వాహణ సంస్థ కూడా అలెర్టు అయ్యింది. అధికారుల సూచన మేర తీర ప్రాంత ప్రజలు సుర క్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని సూచన చేశారు.తీరప్రాంత వాసులు ఎట్టి పరిస్థితుల్లోనూ పడ వలు.. దేశవాళీ పడవులు వేసుకొని సముద్రంలోకి వెళ్లొద్దన్న ఆదేశాలు జారీ చేశారు. అం తేకాదు.. ముందుగానే పడవల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవాలని కోరారు. అంతేకాదు.. ఈ ప్రకటనను వెనక్కి తీసుకునే వరకు పర్యాటకులు ఎవరూ బీచ్ లలో విహారానికి రాకూడదని స్ప ష్టం చేశారు. అంతేకాదు.. తీర ప్రాంతాల మీద ప్రత్యేకంగా పేర్కొన్నారు.

# జుకర్ బర్గ్ వ్యాఖ్యల్ని భారత్ ఎందుకంత సీరియస్ గా తీసుకుంది?



**న్యూఢిల్లీ:**ఇంతకూ జుకర్ బర్గ్ ఏమన్నారు? ఎక్కడ అన్నారు? ఆయన మాటల్ని భారత సర్కారు ఎందుకంత సీరియస్ గా తీసుకుంది?దిగ్గజ సోషల్ మీడియా 'మెటా'కు భారత సర్కారు సమన్లు జారీ చేయనుంది. ఫేస్ బుక్ మాతృసంస్థ అయిన మెటా సంస్థకు బాస్ మార్క్ జుకర్ బర్గ్ ఇటీవల చేసిన వ్యాఖ్యల్ని భారత సర్కారు సీరియస్ గా తీసుకుంది. దీనికి సంబంధించి నోటీసులు జారీ చేసి.. వివరణ తీసుకోవాలని భావిస్తోంది. ఇంతకూ జుకర్ బర్గ్ ఏమన్నారు? ఎక్కడ అన్నారు? ఆయన మాటల్ని భారత సర్కారు ఎందుకంత సీరియస్ గా తీసుకుంది? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే.. ఇటీవల జుకర్ ఒక పాడ్ కాస్ట్ లో మాట్లాడారు.జనవరి పదిన ఒక పాడ్ కాస్ట్ లో పాల్గొన్న జుకర్.. "2024 సంవత్సరం భారీ ఎన్నికల ఇయర్ గా నిలిచింది. భారత్ తో సహా ఎన్నో దేశాల్లో ఎన్నికలు జరిగాయి. అయితే.. అన్ని చోట్లా అక్కడి ప్రభుత్వాలు ఓడిపోయాయి. దీనికి కరోనాతో ఆయా ప్రభుత్వాలు డీల్ చేసిన విధానం. దాని కారణంగా దారి తీసిన ఆర్థిక పరిస్థితులే ప్రధాన కారణం' అని వ్యాఖ్యానించారు. భారత సర్కారు అభ్యంతరమంతా ఎక్కడంటే.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మోడీ సర్కారు మరోసారి విజయం సాధించి.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.జుకర్ లాంటి వ్యక్తి నోటి నుంచి భారత అధికార పక్షం మీద ఆయన చేసిన వ్యాఖ్యల ప్రభావం నెగిటివ్ గా మారటమే కాదు.. తప్పుడు సమాచారం వ్యాప్తి చెందేలా చేస్తుందన్నది భారత్ వాదన. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయటం దేశ ప్రతిష్టకు భంగం కలిగించటమే అవుతుందన్నది కేంద్రం వాదన. ఈ తప్పునకు భారత దేశ చట్టాలకు.. చట్టసభ్యులకు జుకర్ క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు బీజేపీ ఎంపీ, ఐటీ అండ్ కమ్యూనికేషన్ పార్లమెంటరీ హౌ ప్యానెల్ ఛైర్మన్ నిషికాంత్ దుబే మెటాకు సమన్లు పంపే విషయాన్ని ధ్రువీకరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసినందుకే ఈ సమన్లుగా ఎక్స్ లో పేర్కొన్నారు. గత ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుపై ఓటర్లు విశ్వాసం ఉంచి వరుసగా మూడోసారి గెలిపించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో గత ఏడాది నిర్వహించిన ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటర్లు పాల్గొ న్నారని.. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వంపై విశ్వాసం ఉంద న్నారు. కొవిడ్ తర్వాత భారత్ తో సహా అధికారంలో ఉన్న అనేక ప్రభుత్వాలు ఓడిపోయినట్లుగా జుకర్ చెప్పటంలో వాస్త వం లేదన్నారు. మరి.. భారత్ పంపే సమన్ల విషయంలో జు కర్ ఏ రీతిలో రియాక్టు అవుతారన్నది ఇప్పుడు మారింది.

# పైపై పూత.. 100 పారిస్ ఒలింపిక్ పతకాలు వాపస్..



**న్యూఢిల్లీ:**ఒలింపిక్ పతకం అంటే మామూలు కాదు.. అది సాధించినవారికి వారి వారి దేశాల్లో లభించే ఆదరణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అంతా ఇంతా కాదు.ఒలింపిక్ పతకం అంటే మామూలు కాదు.. అది సాధించినవారికి వారి వారి దేశాల్లో లభించే ఆదరణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అంతా ఇంతా కాదు. రూ.కోట్లలో డబ్బు.. అంతకుమించిన నజరానాలు.. అయితే, అసలు ఒలింపిక్ పతకమే నాసిరకంగా ఉంటే.. ఒకటీ రెండు కాదు 100 పతకాలు పోటీలు జరిగిన ఆరు నెలల్లోనే వాపస్ వచ్చే పరిస్థితి ఉంటే?గత ఏడాది జూన్-జూలైలో పారిస్ వేదికగా ఒలింపిక్స్ జరిగిన సంగతి తెలిసిందే. అంటే మహా అయితే ఆరు నెలలు. కానీ, ఇంతలోనే డజన్ల కొద్దీ విజేతలు తాము గెలిచిన పతకాలను వెనక్కిస్తున్నారట. దీంతో ఒలింపిక్ పతకాల నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మెడల్స్ పై ఉన్న లోహపు పూత చెదిరిపోయిందని.. 100 మంది అథ్లెట్లు వాటిని వాపస్ చేశారని తెలుస్తోంది. ఇది ప్రతిష్ఠకు సంబంధంచిన విషయం కావడంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ స్పందించింది.లోపం ఉన్నవి మార్చి ఇస్తాం.. ఒలింపిక్ పతకాల లోపాల విషయమై ఒలింపిక్ కమిటీ స్పందించింది. లోపాలు తేలినవాటిని మార్చేస్తామని తెలిపింది. పారిస్-24 ఒలింపిక్ గేమ్స్ నిర్వాహక కమిటీ ఫ్రెంచ్ ప్రభుత్వ మింట్ తో కలిసి పనిచేసింది. పతకాల తయారీ, నాణ్యతకు బాధ్యత దీనిదే. లోపం ఉన్నవాటిని ఫ్రెంచి ప్రభుత్వ మింట్ రీప్లేస్ చేస్తుంది. ఈ ప్రక్రియ కొన్ని వారాల్లో ప్రారంభం కానుంది.ఫ్రాన్స్ ప్రభుత్వ మింట్ మాత్రం పతకాలు నాసిరకంగా ఉన్నాయనే విమర్శలను ఖండిస్తోంది. ఆగస్టు నుంచే లోపాలున్నవాటిని మార్చి ఇచ్చామని పేర్కొంది. అయితే, కొందరు అథ్లెట్లు నాసిరకం పతకాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. అమెరికా స్కేట్ బోర్డర్ హూస్టన్ పతకాల నాణ్యతపై ఫిర్యాదు చేశాడు.పారిస్ ఒలింపిక్స్ మొదటి నుంచి విమర్శల మధ్య జరిగాయి. కలుషిత నది ఒడ్డున నిర్వహించారనే ఆరోపణలు వచ్చాయి. ఇక ఒలింపిక్ విజేతలకు 5,084 స్వర్ణ, రజత, కాంస్య పతకాలను ప్రదానం చేశారు. వీటిని చౌమెట్ సంస్థ డిజైన్ చేసింది. ఇది లగ్జరీ బ్రాండ్. పతకాల్లో ప్రఖ్యాత ఐఫిల్ టవర్ నుంచి తీసిన ఉక్కును కలిపారు. తయారీ ఖర్చు ఎంత అయినప్పటికీ విలువ ఒలింపిక్స్ లో ఒక్క పతకం గెలిచినా అది అపురూపమే.

# ఇలాంటి రికార్డులు ఐఫోన్ కు మాత్రమే సాధ్యం బాస్



**న్యూఢిల్లీ:**2024 లో యాపిల్ కంపెనీ మన దేశంలో తయారైన ఐఫోన్ల ఎగుమతులు ఏకంగా రూ.లక్ష కోట్ల మార్కును దాటేసింది.స్మార్ట్ ఫోన్ వాడే ప్రతి వంద మందిలో 90 మందికి అవకాశం ఉండలే కానీ ఐఫోన్ వాడేయాలనుకుంటారు. అదీ.. ఐఫోన్ స్పెషాలిటీ. అంతటి క్రేజ్ మరే ఫోన్ కు లేదనే చెప్పాలి. నిజానికి ఐఫోన్ క్రేజ్ ఒక్క భారతీయులకే కాదు.. ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్ ఫోన్ వినియోగదారులందరికి ఉంటుంది. తన ఉత్పత్తులతో దుమ్ము లేపే యాపిల్.. గడిచిన ఏడాదిలో తన ఐఫోన్ల ఎగుమతులతో అరుదైన రికార్డును సాధించింది.2024 లో యాపిల్ కంపెనీ మన దేశంలో తయారైన ఐఫోన్ల ఎగుమతులు ఏకంగా రూ.లక్ష కోట్ల మార్కును దాటేసింది. ఇండస్ట్రీ వర్గాలు అందిస్తున్న సమాచారం ప్రకారం 2024లో యాపిల్ ఎగుమతులు 12.8 బిలియన్ డాలర్లుగా పేర్కొన్నారు. దీన్ని మన రూపాయిల్లోకి మారిస్తే దగ్గర దగ్గర రూ.1.10 లక్షల కోట్లకు సమానం. 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగిసే నాటికి ఈ విలువ మరింత పెరగనుంది.ఈ మొత్తం ఎగుమతుల్లో 42 శాతం ఐఫోన్లదే కావటం మరో విశేషంగా చెప్పాలి.
దేశీయంగా ఉత్పత్తి కూడా దాదాపు 46 శాతం ఐఫోన్లదేనని చెబుతున్నారు. ఇప్పుడు వెలువడిన గణాంకాలు.. అంచనాలన్ని కూడా 2024 జనవరి నుంచి డిసెంబరు వరకు మాత్రమే. ఇది మరింత పెరుగుతుందని చెబుతన్నారు. మరో ఆసక్తికరమైన అంశాన్ని ఇక్కడ చెప్పాలి. ఐఫోన్ తయారీ కాంట్రాక్టు కలిగిన ఫాక్స్ కాన్.. విస్ట్రాన్.. పెగాట్రాన్ లాంటి కంపెనీల కారణంగా 1.85 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది.
అంతేకాదు.. ఈ కంపెనీల్లో పని చేసే వారిలో మూడొంతుల మంది మహిళలే కావటం మరో ప్రత్యేకతగా చెబుతారు. ఐఫోన్ల ముచ్చట ఇలా ఉంటే.. దేశీయంగా మొబైల్ ఫోన్ల ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు కేంద్రం తీసుకొచ్చిన ప్రోత్సాహక పథకం కారణంగా మన దేశంలో రూ.4.10 లక్షల కోట్ల విలువైన మొబైల్ ఫోన్ల ఉత్పత్తి జరగటం గమనార్హం.

# ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు.. ధర ఎంత తగ్గిందంటే..!



**న్యూఢిల్లీ:**రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ నిర్వహిస్తున్న తన మాన్యుమెంటల్ సేల్‌లో ఐఫోన్ 16 పై భారీ డిస్కౌంట్‌లు అందిస్తోంది. దాంతో వినయోగదారులు ఈ సేల్‌లో ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు పొందే అవకాశం ఉంది. 'ఐఫోన్ 16' 128 మోడల్ ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ యాప్, వెబ్‌సైట్‌లో రూ.67,999కి అందుబాటులో ఉంది. అయితే ఈ ఆఫర్ ఫ్లిప్‌కార్ట్ ప్లస్, ప్రీమియం సభ్యులకు మాత్రమే వర్తిస్తుంది. నాన్-మెంబర్స్‌కు అయితే ఈ ఐఫోన్ ?రూ.69,999కు లభిస్తుంది.ఈ ఐఫోన్‌పై ఫ్లిప్‌కార్ట్ డిస్కౌంట్ ఆఫర్‌తోపాటు ఎంపిక చేసిన బ్యాంక్ డిస్కౌంట్లు కూడా పొందవచ్చు. బ్యాంక్ డిస్కౌంట్‌లు కలుపుకుని రూ.64,499కే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు. ఎంపిక చేసిన బ్యాంక్ ఆఫర్‌లతో రూ.3,500 వరకు అదనపు తగ్గింపును పొందొచ్చు. మీరు ఫ్లిప్‌కార్ట్ ప్లస్/ప్రీమియం సభ్యులు అయితే ఐఫోన్ 16 బేస్ మోడల్ రూ.64,499కే వస్తుంది. నాన్-మెంబర్స్ ఈ ఫోన్‌ను రూ.66,499కి పొందవచ్చు.ఫోన్ ప్రత్యేకతలు ఈ ఐఫోన్‌లో 6.1 అంగుళాల స్క్రీన్ ఉంటుంది. అదేవిధంగా 25561179 పిక్సల్స్ రిజల్యూషన్‌ను కలిగి ఉంది. డెన్సిటీ విషయానికొస్తే 460 పిక్సెల్. వాటర్, స్ప్లాషెస్, డస్ట్ ప్రొటెక్షన్‌తో ఈ ఐఫోన్ 68 రేటింగ్‌తో వస్తుంది. ఫొటోలు తీసేందుకు, వీడియోలను రికార్డ్ చేసేందుకు ఈ ఫోన్ త్వరిత కెమెరా యాక్సెస్‌ను అందిస్తుంది. 48 ఫ్యూజన్ కెమెరా ఉంది. ఇందులో 2 టెలిఫోటో లెన్స్, 12అల్ట్రా-వైడ్ కెమెరా ఉన్నాయి. ఇది సెల్ఫీల కోసం⁄/1.9 ఎపర్చర్‌తో 12 ట్రూడెప్త్ ఫ్రంట్ కెమెరా కూడా ఉంది.వీటితోపాటు ఈ ఫోన్‌లో ఆడియో మిక్స్ వంటి కొత్త ఆడియో ఎడిటింగ్ టూల్స్, ఫోన్ ఫొటో, వీడియో క్యాప్చర్ సపోర్ట్?, క్యాప్చర్ తర్వాత ఆడియో ఎడిటింగ్ టూల్స్ కూడా ఉన్నాయి. ఈ ఫోన్ మెషిన్ లెర్నింగ్ ద్వారా నాయిస్‌ను తగ్గించగలదు. ఇది బ్యాక్?గ్రౌండ్ నాయిస్‌ను తగ్గిస్తుంది. వీడియోగ్రఫీకి ఇది ఒక గ్రేట్ ఆప్షన్. 18 బయోనిక్ చిప్ ఆధారితమైన ఈ ఐఫోన్ పనితీరును మెరుగుపరచడానికి యాపిల్ ఇంటెలిజన్స్ సెకండ్ జనరేషన్ 3-నానోమీటర్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.యాపిల్ ఇంటెలిజెన్స్ఐఓఎస్ 18 పై నడుస్తున్న ఈ ఐఫోన్ 16 యాపిల్ ఇంటెలిజెన్స్‌ను కూడా కలిగి ఉంది. ఇది ఫ్రీ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌తో లభించే అధునాతన ఫీచర్ల సూట్. యాపిల్ ఇంటెలిజెన్స్ 18కి రైటింగ్ టూల్స్ తీసుకువస్తోంది. ఇవి వినియోగదారులు మెయిల్, నోట్స్, పేజెస్‌తోపాటు థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌ల వంటి యాప్‌లలో టెక్స్ట్‌ను రీరైట్ చేసేందుకు, ప్రూఫ్‌రీడ్ చేసేందుకు ఉపయోగపడతాయి. అంతేగాక నోట్స్, ఫోన్ యాప్స్‌లో యూజర్లు ఆడియోను కూడా రికార్డ్, ట్రాన్స్‌స్క్రైబ్ లాంటివి చేయొచ్చు.

# నార్సింగి జంట హత్యల కేసులో ట్విస్ట్.. రెండో ప్రియుడే అంతమొందించాడు..!



**హైదరాబాద్ :** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పుప్పాలగూడలో జరిగిన జంట హత్యల కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. మృతురాలి రెండో ప్రియుడే వారిని మట్టుబెట్టినట్లు పోలీసుల విచారణలో తేలింది. జంట హత్యలకు పాల్పడిన నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. హత్యకు గురైన యువకుడిని మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్ సాకేత్‌గా, యువతిని ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందుగా గుర్తించారు.అక్రమ సంబంధాల నేపథ్యంలో జంట హత్యలు జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. నానక్‌రామ్‌గూడలో ఉంటున్న అంకిత్‌కు ఎల్బీనగర్‌లో ఉంటున్న బిందుకు కొన్నేండ్ల క్రితం ఏర్పడిన పరిచయం, అక్రమ సంబంధానికి దారి తీసింది. బిందుకు పెళ్లై ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ.. అంకిత్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ, మరో యువకుడితో ఎఫైర్ పెట్టుకుంది.ఈనెల 3న ఇంటి నుండి వెళ్లిపోయిన బిందు.. సాకేత్ వద్దకు చేరుకుంది. తన భార్య బిందు అదృశ్యమైనట్లు భర్త జనవరి 4న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే సాకేత్, బిందు కలిసి.. 12న పుప్పాలగూడ గుట్ట వద్దకు వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న బిందు రెండో ప్రియుడు.. పుప్పాలగూడ గుట్ట వద్దకు చేరుకున్నాడు.బిందు సాకేత్‌తో ఏకాంతంగా ఉండటాన్ని జీర్ణించుకోలేని రెండో ప్రియుడు.. ఇద్దరిని కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపాడు. అనంతరం బండరాళ్లతో మోది అటు నుంచి పారిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి ఆచూకీ కోసం మూడు బృందాలతో పోలీసులు గాలిస్తున్నారు.

# టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు.. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు



**హైదరాబాద్ :** తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది.బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు.టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

# నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ ఫ్లెక్సీ చించివేత




**నారాయణపేట :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం కనుమనూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్‌ను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చించి వేశారు. బుధవారం ఉదయం గ్రామ బీఆర్ఎస్ నాయకులు రమేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి దుస్సంఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మరికల్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు స్టేషన్ ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపారు.

# అపరిచితుల ఫోన్ కాల్స్ తో జాగ్రత్తగా ఉండాలి



**పాపన్నపేట,జనవరి,15,**
అపరిచితుల ఫోన్ కాల్స్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాపన్నపేట ఎఎస్ఐ సంగన్న అన్నారు. బుధవారం పాపన్నపేట మార్కెట్ లో సైబర్ క్రైమ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ..గుర్తు తెలియని వ్యక్తుల కు చరవాణి ఇవ్వకూడదని,ఓటీపీ నెంబర్ చెప్పవద్దని అన్నారు.ఆన్ లైన్ మోసాలు ఎక్కువ జరుగుతున్నాయని,డబ్బుల కోసం మొబైల్ లో గుర్తు తెలియని లింకు లు ఓపెన్ చేయవద్దన్నారు.ఈసందర్బంగా హెడ్ కానిస్టేబుల్ వెంకటపతి,కానిస్టేబుల్ నాను సింగ్,మల్లేశం తదితరులు ఉన్నారు.

# ఏడుపాయల కు సంక్రాతి శోభ



**పాపన్నపేట,న్యూస్ :**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. మంగళవారం మకర సంక్రాతి పురస్కరించుకొని హరిదాసు,గంగి రెద్దు,చెరుకు గడలు,గాలి పటాల తో విశేష అలంకరణలో వనదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది.ఆలయ అర్చకులు పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.పాల పాయసం నైవేద్యం సమర్పించారు.సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.ఉదయం వేళ భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

# ముందస్తు ఎన్నికల్లో ఏకగ్రీవంగా వారు నెంబర్ ఎన్నిక




**టేక్మాల్ జనవరి 15 :-** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం పరధి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలు మొదలుపెట్టకముందే గ్రామస్థాయిలో రాజకీయ వేడి నెలకొల్పింది. నువ్వా నేనా అన్నట్టుగా రాజకీయం ప్రసవంతంగా నడుస్తున్న సందర్భంలో సాదాసీదా రాజకీయం కాకుండా ఏకంగా ఏకగ్రీవంగా ఓ వార్డ్ నెంబర్ ని ఎన్నుకున్నరు .అది ఎక్కడో కాదు మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామం బల్లి కుంట తండాలో గ్రామంలో మొత్తం 8 వార్డు మెంబర్లు ఉండగా అందులో 8 వ వార్డు ఎస్టి సంబంధించిన వార్డు కావడంతో వేల్పుగొండ గ్రామపంచాయతీ పరిధిలోగల బొల్లి కుంటతండాలో రచ్చబండ వద్ద తాండావాసులు పెద్దలు అందరు కూర్చొని ఒక్కతాటిపైకి వచ్చి తీర్మానించి తాండాకు చెందిన మూడవత్ అమ్రూ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మానించుకోవడం జరిగింది. అనంతరం అమృనాయక్ శాలువాతో సత్కరించి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రవీందర్,గ్రామ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, రాములు,శంకర్ నాయక్, సర్వన్, మాన్యనాయక్, గాంగ్య నాయక్, ఇత్యనాయక్, నర్సింలు, శంకర్, జైపాల్, ప్రకాశ్,సురేష్, తాండ యువకులు ఉన్నారు.

# సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాసరెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాలనీల ప్రజలు



**నిజాంపేట:**
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని సంక్రాంతి పండుగ సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పలు కాలనీలా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరికి సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, మౌలేశ్వర రావు,ప్రేమ్ కుమార్, ఇస్మాయిల్, బి శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సబ్ రిజిస్ట్రార్ లో నాలుగేళ్లుగా ఇన్చార్జిలతో అక్రమాలు

**రెగ్యులర్ ఎస్.ఆర్.ఓ లేక నిలిచిపోయిన విలువైన డాక్యుమెంట్లు**
**ఇన్చార్జి ఎస్.అర్.ఓ రమణ లక్షల కుంభకోణంలో సస్పెండ్**
**రికార్డుల్లో గత నాలుగేళ్లుగా తూప్రాన్ ఎస్.అర్.ఓ గా రజినీ రెడ్డి కొనసాగింపు**
**డిప్యూటేశన్ పై అడిట్ సేక్షన్ లో విధులు నిర్వర్తిస్తున్న రజినీ రెడ్డి**
**తూప్రాన్ ఎస్.అర్.ఓ గా ఇక్కడి నుండే జీతం తీసుకుంటున్న రజినీ రెడ్డి**
**తూప్రాన్ సీనియర్ అసిస్టెంట్ ఇబ్రహీం సైతం లాంగ్ లీవ్**
**గందరగోళంగా అక్రమాలకు నెలవైన తూప్రాన్ ఎస్.అర్.ఓ ఆఫీస్**








**తూప్రాన్, జనవరి15,** తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న ఎస్.అర్.ఓ శ్రీమతి రజినీరెడ్డి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆడిట్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తూ నెల నెల జీతం మాత్రం తూప్రాన్ నుండి డ్రా చేస్తుంది. ఇక్కడ మాత్రం ఇన్చార్జి లతో గత నాలుగు ఏళ్లుగా నడిపిస్తుండటం తో రెగ్యులర్ ఎస్.ఆర్.ఓ లేక ఇన్చార్జి గా వచ్చిన వారికి అవగాహన లేక అనేక విలువైన డాక్యుమెంట్లు నిలిచిపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పని చేసిన ఇన్చార్జి ఎస్.అర్.ఓ రమణ అక్రమాలకు పాల్పడి లక్షల రూపాయల కుంభకోణంలో సస్పెండ్ అయ్యి జైలు కు వెళ్లి విచారణ ఎదుర్కొంటున్నాడు. తూప్రాన్ సీనియర్ అసిస్టెంట్ ఇబ్రహీం సైతం కరీంనగర్ నుండి బదిలీ పై వచ్చి రాగానే లాంగ్ లీవ్ పెట్టి సెలవులపై వెళ్ళాడు. దీనితో తూప్రాన్ సబ్ రిజీస్టేషన్ ఆఫీస్ గందరగోళంగా అక్రమాలకు నెలవైందని పలువురు బహిర్గతంగా చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఒకే నెలలో నలుగురు ఇంచార్జి లు రావడం తో ప్రతి రోజు రిజిస్ట్రేషన్ లతో కలకలలాడే తూప్రాన్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కొనుగోలుదారులు అమ్మకందారులు లేక వెలవెల పోతుంది. ఎస్.ఆర్.ఓ లు లేక ఈ మధ్య మద్యాహ్నం వరకు కూడా రిజిస్ట్రేషన్ లు కాకా జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దీనితో ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది అని ఇట్టే అర్థమవుతుంది. అసలు విషయానికి వస్తే గత నాలుగు సంవత్సరాలుగా తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ లో రజినీ దేవి తూప్రాన్ నుండి జీత భత్యాలు తీసుకుంటు పై అధికారులు ఇక్కడ ఇంచార్జి లను పెట్టడం పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తూప్రాన్ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ నియోజక వర్గంలో ఉండి ప్రస్తుత మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెగ్యులర్ ఎస్.అర్.ఓ పోస్ట్ చేయించాలని క్రయ విక్రయ దారులు డిమాండ్ చేస్తున్నారు. వారం రోజుల్లో తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమస్య పరిష్కారిస్తాజిల్లా రిజిస్ట్రార్ సుబ్బ లక్ష్మి ని మీడియా ప్రతినిధులు ఫోన్ లో వివరణ కోరగా తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత నాలుగు ఏళ్లుగా తిష్ట వేసిన సమస్యను ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం నాలుగు ఐదు రోజుల్లో పరిష్కరిస్తానని మెదక్ జిల్లా రిజిస్ట్రార్ శ్రీమతి సుబ్బలక్ష్మి తెలిపారు. ఇదే విషయం నిజామాబాద్ రిజిస్ట్రేషన్స్ డి.ఐ.జీ కేవి రమేష్ రెడ్డి ని, అలాగే కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ లను వివరణ కోరగా వారు అందుబాటులో లేక పోవడం తో మెదక్ డి.అర్.ఓ ను సంప్రదించగా సమస్య త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు.

# తూప్రాన్ లో కత్తులతో వీరాంగం

**కిరాణా షాపు లూటీ, షాప్ యజమాని ఇంటిపై దాడి,హత్యా యత్నం**
**పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు**





**తూప్రాన్, జనవరి15,**
తూప్రాన్ లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఓ కిరాణా షాపుల్లో పతంగులు (కైట్) కొనుగోలు విషయంలో షాపు యజమాని తుమ్మల గణేష్ కు స్థానిక సిక్కు యువకుల మధ్య చెలరేగిన ఘర్షణ చిలికి చిలికి గాలి వానలా ఏకంగా కత్తులతో వీరాంగం చేసి కిరాణా షాపు లూటీ చేసి పాతంగులు సామాను భయట పడేసి చిందర వందర చేశారు. తూప్రాన్ లో ఉన్న సిక్కు యువకులు మూకుమ్మడిగా పెద్ద పెద్ద తల్వార్ లు కత్తులు పట్టుకొని సినీ పక్కిలో షాప్ యజమాని తుమ్మల గణేష్ ఇంటిపై దాడి చేసి హత్యా యత్నం చేశారు. సినీ ఫక్కీలో నిర్వహించిన ఈ భయానక దృశ్యాలను కొందరు తమ సెల్ ఫోన్ లో చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో సంఘటనకు బాధ్యులైన సిక్కు యువకులు రాంసింగ్, జగదీష్ సింగ్, అమర్ దీప్ సింగ్ లను పోలీసులు అదుపులో కి తీసుకొని విచారిస్తున్నారు. సెల్ ఫోన్ వీడియో ఆధారంగా మరికొంత మంది సిక్కు యువకుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడలతో సోదర భావం తో పెంపొందుతుంది

**పండగ వేల గ్రామంలో యువకులంతా ఐకమత్యంతో...**
**ఆ గ్రామంలో కలిశారు**
**పచ్చని పల్లెలో క్రికెట్ మ్యాచ్ ఆటాడుకుందాం రండి.....!**



**టేక్మాల్ జనవరి 15 :-**అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం పరధి కాదులూర్ గ్రామం లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఊరికి చేరిన వారందరికీ సరదాగా ఆటాడుకుందాం రా... అంటూ టేక్మాల్ మండల పరిధిలోని కాదులూర్ గ్రామం లో క్రీడా మైదానంలో ఆటలతో కనివిందు చేశారు. సంక్రాంతి పండగ వాతావరణంలో ఎవరి ఇంట్లో వాళ్ళు ఉంటే ఏం మజా ఏముంటది, అనుకున్నారో.. ఏమో ...ఆ గ్రామ యువకులు ఐక్యతను చాటి చూపి సరదాగా ఆటాడుకుందాం రండి కలిసి మెలిసి ఉందాం అనుకున్నారో ఏమో అనుకున్నదే అదే తనువుగా ఆట అడుగుదాం రండి అంటూ.. గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంటును ముడు రోజుల పాటు హెూరాహెూరీగా క్రికెట్ మైదానం కేరింతలతో గంగి రాజేందర్ టీం ఆరు మ్యాచుల్లో గెలిచి ఫైనల్ లో నిలిచింది ఫైనల్ కు చేరుకున్న గంజి రాజేందర్ టీం నీలా శ్రీనివాస్ టీం తో తలపడగా విజేతగా గంగి రాజేందర్ టీం గెలిచింది గెలిచిన టీంకు మొదటి బహుమతిగా పదివేల రూపాయలతో కప్ అందుకోవడం జరిగింది. రన్నర్ ఆఫ్ గా రెండవ బహుమతి 5000 ప్రైజ్ మనీ శ్రీనివాస్ టీం అనంతరం గెలుపొందిన టీం కెప్టెన్సీ గంగి రాజేందర్ మాట్లాడుతూ మాకు 7 అనే సంఖ్య కలిసి వచ్చింది. ఎందుకంటే మేము మొదటి నుండి ఏడు మ్యాచులు ఆడగా7 కు 7 గెలిచి ఫైనల్ కు మా స్కోర్ కూడా 70/7గా ఉందని చెప్పుకొచ్చారు. ఇందులో వందమంది చిన్న పెద్ద తేడా లేకుండా క్రీడా మైదానంలో చేరి సందడి చేశారు.మూడు రోజులు పాటు కొనసాగే క్రీడా మైదానంలో క్రికెట్ ఆటతో చిన్నారుల కేరింతలతో సందడి సందడిగా కనువిందు చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ చిన్న పెద్ద యువతీ యువకులు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు కేటీఆర్‌కు చెంపపెట్టు - మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,జనవరి15:** సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెంపపెట్టని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము దోచుకున్న కేటీఆర్.. కుంభకోణం లేదు లంబకోణం లేదని అన్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన వాళ్లపై చర్యలు తీసుకుంటే అక్రమ కేసులు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని ప్రభుత్వ విప్ తేల్చి చెప్పారు. ఇందుకు కోర్టులూ ప్రభుత్వానికి సహకరించడం సంతోషంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లాగా ఇళ్ల తలుపులు విరగొట్టి మరీ అరెస్టులు చేయడం లేదని ఆయన విమర్శించారు. తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని కేటీఆర్ చెప్తున్నారని, ఇప్పుడు ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సమాధానం చెప్తారంటూ ప్రశ్నించారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టును కేటీఆర్ ఆశ్రయించారని, అందుకు న్యాయస్థానం నిరాకరించిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దీనిపై ఆయన ఉన్నత న్యాయస్థానానికి వెళ్లినా సుప్రీంకోర్టు తన తీర్పుతో కేటీఆర్‌కు చెంపదెబ్బ కొట్టినట్లయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు. ఏసీబీ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో న్యాయం ఉందని అందుకే కోర్టులు కేటీఆర్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదని శ్రీనివాస్ చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆర్ సీ పురంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**రామచంద్రాపురం/ సంగారెడ్డి జిల్లా** ఎన్నో రోజులు తరబడి నేర్చుకున్న ముగ్గులని వాకిళ్ళల్లో వేసి ఆనందపడే రోజు చలిని కూడా లెక్కచేయకుండా ఎంత కష్టమైన ఇష్టంతో వేకువజామున లేచి పోటీపడి ముగ్గులు వేశారుశ్రీనివాస్ నగర్ కాలనిలో శ్రీయాన్స అనే చిన్నారి ఇంటిముందు బసవన్నని చిత్రీకరించి చూపరులను ఆకర్షించింది .ఇక చిన్నపిల్లల నుండి,యువత వరకు గాలి పటాల కోలాహలం అంత ఇంత కాదు ఎక్కడలేని ఉత్సాహంతో పతంగులు ఎగురవేసి ఆనందపడుతారు .ఇంట్లో ప్రతి ఒక్కరు ఏదొక పనిలో నిమగ్నం అయి పనులు చేస్తూ కుటుంబం అంత ఒక దగ్గర చేరి పిండి వంటలను చేస్తారు మాంసాహార ప్రియులు ఇష్టమైన వంటకాలతో భోజనాలు చేస్తారు ఇదంతా మనకు పల్లెటూర్లలో కనిపించే వినిపించే దృశ్యాలు కానీ సంక్రాంతి అనగానే పట్టణాలు సైతం అదే శోభతో కనిపిస్తున్నాయి సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో సంక్రాంతి నూతన శోభ అలాగే వెల్లువిరిచింది పట్టణంలో ప్రధాన వీదులన్ని రంగు రంగుల ముగ్గులతో పోటీలో నిలిచి బహుమతులు గెలుపొందారు ప్రతి కాలనీలో స్థానిక నాయకులు చిన్న పిల్లలకు గాలిపటాలు అందజేశారు

# టిటిడి కళ్యాణ మండపంలో సామూహిక నోములు

**- అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు**
**-పంచ కల్యాణాలు, బృందావనం, గాజుల బండి నోములు**




**నారాయణఖేడ్ పెద్దశంకరం పేటఃజనవరి15** పెద్దశంకరంపేట పట్టణ ంలో మకరసంక్ర మణ మహొత్సవాన్ని పురస్కరించుకొని సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. పెద్దశంకరంపేటలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళలు పంచ కళ్యాణా లు, బృందావనం, గాజుల బండి నోముల కార్యక్రమం సామూహికంగా నిర్వహిం చారు. మహిళలు సీతారాములు, శివ పార్వతులు, రుక్మిణీ కృష్ణుడు, గణేస్ సిద్ధి, లక్ష్మి నారాయణ విగ్రహాలకు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోశ్యరణలతో సామూహికంగా కళ్యాణాలు నిర్వహించి సామూహికంగా నోములు నోముకున్నారు. బెల్లం ముద్దలు, శనగపప్పు పాలటుకులు, రవ్వ, బస్మం, పెరుగు అటు కులు, కొబ్బరి పొడి, బెల్లం పొడి, తదితర వస్తువులతో సామూహికంగా నోములు నోముకొని మత్తయిదులకు నోములు ఇచ్చిపుచ్చుకున్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అన్ని గ్రామా ల్లో మహిళలు ఇళ్ల వాకిళ్లలో అందంగా అలంకరించి పలు రకాల రంగులతో ముగ్గులు వేసుకు న్నారు. గొబ్బెమ్మలు, చెరకుగడలు, రేపల్లును వాకిళ్లలో ఉంచి పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగిరవేశారు. గృహలలో చిన్నారులకు బోడపల్లు పోసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కె.లక్ష్మి, మహిళా ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, తదితరులున్నారు.

# ధర్మ పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్ నిరంతర కృషీ

## మెదక్ విభాగ్ కార్యవాహ బోలా నాగభూషణం

**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట.**భారతీయ సంస్కృతి సంప్రదాయాలు సనాతన ధర్మ పరిరక్షణ కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ నిరంతరం కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం అన్నారు.. పెద్ద శంకరం పెట్టలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మన




జీవన విధానంలో ప్రకృతికి అనుగుణంగా పండుగలు జరుపుకుం టున్నాం అన్నారు.. ప్రస్తుతం సూర్యుడు ఉత్తరాయణ కాలంలోకి రావడంతో పాటు మకర రాశిలో ప్రవేశించడం వల్ల మకర సంక్రాంతిని జరుపుకుంటున్నామని పండుగ విశిష్టతను వివరించారు.. సమరసత అనే భావనతో అందరూ కలిసి పండుగలు జరుపుకోవాలని అన్నారు.. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా గతి విధులు పేరుతో కుటుంబ ప్రబోధన్.సామాజిక సమరసత.. పర్యావరణం.ధర్మజాగరణ.. గ్రామీణ వికాస్... పౌర హక్కులు ద్వారా చేస్తున్న పనులను స్వయం సేవకులు అందరికీ వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు. జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ. మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్.. మల్లేశం. దస్వంత్ .ఆర్ఎస్ఎస్.. వి హెచ్ పి బాధ్యులు జైహింద్ రెడ్డి. సీతారామారావు.. సతీష్ గౌడ్ . శ్రీనివాస్ . ఆనంద్ కుమార్ .సంతోష్ కుమార్.. మధు. శ్రీకాంత్ శైలేష్.. అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా ఇష్టారాజ్యం

**- రీచ్ లు లేక ఇసుక నుండి ప్రభుత్వ ప్రభుత్వానికి ఖజానా శూన్యం**
**- అధికారులకు కనుసైగల్లో జరుగుతున్న పట్టించుకోని వైనం**
**- ఇష్ట రాజ్యాంగ అక్రమ ఇసుక తవ్వకాలు**
**- రాజకీయ నాయకుల అండలతో జరుగుతున్నాయి అంటున్న ఆరోపణలు**
**- రాత్రిపూట జోరుగా అక్రమ ఇసుక రవాణాలు**
**- అధిక ధరలకు విక్రయాలు**
**- అడుగంటుకు పోతున్న భూగర్భ జలాలు..... ఆందోళన చెందుతున్న రైతులు...**



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా :** సిర్పూర్ నియోజకవర్గం లో ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతుంది.రీచ్ లు లేక దళారులు విచ్చలవిడిగా ఇసుకను అమ్ముకుంటున్నారు. కౌటాల మండలంలో అధికంగా భవన నిర్మాణాలు అవుతున్నాయి కాబట్టి ఇసుకకు డిమాండ్ పెరిగింది. ఇదే ఆసరా చేసుకోని దళారులు ఇసుక రీచ్ లు లేకపోయినా రాజకీయ నాయకుల అండదండలతో లక్షల డబ్బు కొలగొడుతున్నారు. దాదాపుగా ఒక్క టాక్టర్ కి 1500 నుండి 2000 రూపాయలు తీసుకుంటున్నారు. కౌటాల మండలంలోని తాడేపల్లి గ్రామ సరిహద్దులో ఉన్న ప్రాణహిత నదిలో నుండి భారీగా ఇసుక తరలిస్తున్నారు. అదేవిధంగా చింతలమానపల్లి మండలంలో డబ్బా గ్రామ పరిధిలో ఉన్న వాగు నుండి బోధన్ పల్లి, గురుడుపేట్, యాపలగూడ, రహదారుల మీదగా కౌటాల కి ఇసుకను తరలిస్తారు. రోజుకి ఆరు నుండి ఏడు ట్రాక్టర్ల ఇసుకను తరలించిన ఒక దళారుడు రోజుకి 10000 రూపాయలు కొల్లగొడుతున్నారు. ఇంత ఇలా చేస్తున్న అధికారులు మాత్రం ప్రేక్షక పాత్రను వహిస్తున్నారు.

**రాత్రి వేళ లారీల్లో అక్రమ రవాణా..**

ఈ ఇసుక అక్రమ దందాకు కొందరు ప్రభుత్వ అధికారుల, అధికారపార్టీ నాయకుల అండదండలున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాను, వారి ఆగడాలతో జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం అన్ని రహదారులపై పోలీసులు గస్తీ తిరుగుతుండటం, మరో వైపున రెవెన్యూ, మైనింగ్ అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ అక్రమ ఇసుక దందా ఎలా కొనసాగుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఇసుక దంపుల నుంచి దూర ప్రాంతాలకు రాత్రి వేళ ట్రాక్టర్లలో తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక దందాకు పూర్తి మద్దతు ఇస్తుండటంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను, ఆదేశాలను అమలు చేయాల్సిన అధికారులు కొందరు అక్రమార్కులతో చేతులు కలపడంతో ఇసుకమాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**కాసుల వర్షం కురిపిస్తున్న ఇసుక**

ఎవరి పర్యవేక్షణ లేకపోవడంతో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు అరుకాయలుగా కొనసాగుతున్నది. ఇసుక రవాణా చేసే వారితో పాటు పలు స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. రెవెన్యూ వ్యవస్థ బలహీనంగా ఉన్న సమయంలోని నాలుగు రాళ్లు వెనకేసుకునేందుకు ఇసుకా సురులు తాపత్రయ పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో ఇసుక డంపింగ్ చేస్తూ అక్రమంగా విక్రయించి సొమ్ముచేసుకు ంటున్నారు. మండల రెవెన్యూ అధికారులు కార్యాలయాలకే పరిమితమవడంతో భారీగా ఆరోపణలు వస్తున్నాయి.

**అధికారుల ప్రేక్షక పాత్ర**

ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకున్నా పట్టపగలు ట్రాక్టర్ల సాయంతో భారీగా ఇసుకను తరలిస్తున్నారు.రోజుకి వందల ట్రాక్టర్ల తో ఇసుకను తరలిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఉంటున్నారు. నియంత్రించాల్సిన పోలీసులు, రెవిన్యూ, మైనింగ్ అధికారుల ఎవరికి తెలియకుండానే ఇసుకను తరలిస్తున్నారా అనే, అనేక కోణాలు నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ చట్టాలను, ఆదేశాలను అమలు చేయాల్సిన అధికారులు కొందరు అక్రమార్కులతో చేతులు కలపడంతో ఇసుకమాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**

అసిఫాబాద్ జిల్లాలో ఉన్న నదులు, చెరువుల్లో సుమారు 10 నుంచి 15 అడుగుల లోతు వరకు మట్టిని తవ్వేసి.. ఇసుక తీసేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలూ అడుగంటిపోతున్నాయి. దీనిపై గతంలో, ప్రస్తుతం ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. వీటిని రక్షించుకోవాలన్న ఉద్దేశంతో తవ్వకాలను అడ్డుకుంటున్నామని గ్రామస్తులు చెప్పారు కలెక్టర్ సకాలంలో స్పందించి ఇసుక తవ్వకాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# తహసిల్దార్ అవినీతి ఆక్రమల పై జిల్లా కలెక్టర్ స్పందించాలి

**- వారసత్వ భూమి ని ఇతరుల పేరు పై రిజిస్ట్రేషన్ చేసినా - తాసిల్దార్**
**- గిర్దవరి లేకుండానే కలెక్టర్ కు తప్పుడు పంచనామ రిపోర్టు**
**-బాధితుడికి అన్యాయం చేశారంటూ తహసిల్దార్ పై గ్రామస్తుల ఫిర్యాదు**
**- ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి బాధితుడికి న్యాయం చేయాలి**
**- భూ బాధితుడు గౌరారం గ్రామ మాజీ ఉప సర్పంచు - పెద్దలు**



**వికారాబాద్ జనవరి 15 కొడంగల్ :** తండ్రి మరణిస్తే తనకున్న ఆస్తి వారసత్వంగా కొడుకులకు రావాల్సి ఉంటది. కానీ ఇక్కడ మండల తహసిల్దార్ ఎవరి పేరు పై చేస్తే వారే వారసత్వమని నిరూపించే విధంగా తహసిల్దార్ వ్యవహరించాడంటూ బాధితుడు అశోక్ ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ ఘటన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో చోటుచేసుకుంది దుద్యాల మండలం గౌరారం గ్రామానికి చెందిన భూ బాధితుడు బోయిని అశోక్,గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం అశోక్,తండ్రి సాయన్న పేరు పై 57/2అ సర్వే నెంబర్లో గల ఉన్న ఒక ఎకరా 13 గుంటల భూమి ఉంది.ఇటీవల కాలంలో తండ్రి సాయన్న మరణించడంతో వారసత్వంగా కొడుకుకు రావలసిన భూమిని ఇతరులతో కుమ్మక్కైన తాసిల్దార్,గౌరారం గ్రామానికి వెళ్లకుండా ఎలాంటి పంచనామ నిర్వహించకుండానే సాయన్నకు వారసులు ఎవ్వరూ లేరు అంటూ తప్పుడు పత్రాలు సృష్టించి బాధితుడు అశోకు,కు రావలసిన ఒక్క ఎకరా 13 గుంటల భూమిని ఇతరుల పేరు పై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బాధితుడు న్యాయం చేయాలంటూ సిపిఎం పార్టీ నాయకులను కోరారు.వెంటనే గ్రామానికి వెళ్లి సర్వే నెంబర్ కు గల భూమి,వారసత్వం,అక్రమ రిజిస్ట్రేషన్,పట్ల ఇలా పలుకోనల్లో గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్న సిపిఎం నాయకులు,ఈమధ్య జిల్లా అదన కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఇదంతా తెలుసుకున్న తహసిల్దార్,గిర్ధవరి నెలరోజుల పాటు సెలవుల్లో ఉండంగానే ప్రత్యేకంగా ఆ గ్రామానికి వెళ్లి పంచనామ నిర్వహించకుండానే ఓ తప్పుడు నివేదిక సృష్టించి సాయన్నకు వారసత్వం లేదు అన్నట్టు కంచనామ రిపోర్టు జిల్లా కలెక్టర్ కు తాసిల్దార్ పంపారు. పైగా తహసిల్దార్ ఆనంద్ రావు చేసిన తప్పును, అవినీతిని కప్పి పూచ్చుకోవడానికి జిల్లా ప్రజలను, అధికారులను తప్పుదోవ పట్టించడానికి సిపిఐ, సిపిఐ ఎంల్ పార్టీ కార్యకర్తలతో కుమ్మక్కైన ప్రస్తుతం పరిగి మండలంలో తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ రావ్,వారిని గౌరారం గ్రామానికి పంపి ప్లాన్ ప్రకారం సాయన్న,కు అస్సలు వారసులే లేరు అంటూ అతని పేరు పై ఉన్న భూమిని స్వయంగా తహసిల్దార్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులకు సాయన్న నే 1990 లో అమ్మాలంటూ తాసిల్దార్ తో కుమ్మక్కైన ఇద్దరు వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ బాధితుడికి అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ గ్రామ పెద్దలు మండిపడ్డారు. సరే ఈ అక్రమార్కులు చెప్పినట్టే అశోక్ తండ్రి సాయన్న 1990లో భూమి అమ్మినట్టు అయితే 2024 వరకు వారు భూమి ఎందుకు పట్ట చేయించుకోలేరంటూ బాధితుడు అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రజా సమస్యలపై పోరాడుతామంటూ సిపిఐ సీపీఐ ఎంఎల్ డెమోక్రసీ పార్టీల పేరు చెప్పుకుంటూ.. అధికారులతో కుమ్మక్కై సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తారా అంటూ బాధితుడు అశోక్ మండిపడ్డారు. వారు అసలు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి పనిచేస్తున్నారా లేక సమస్యలు సృష్టించడానికి పనిచేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వారికి భూములపై ఎంత అవగాహనా ఉందో మనకు అర్థం కావడం లేదన్నారు.మీరు మా గ్రామానికి వచ్చి ఈ సమస్యను తెలుసుకోవాలనుకునే వారు అయితే నా సమక్షంలో మా పక్క పొలాల వారిని అడిగి తెలుసుకోండి అంతే తప్ప నీ అంతట మీరే తప్పుడు నివేదికలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఊరుకోము అంటూ హెచ్చరించాడు ఇలాంటివారితో కుమ్మక్కైన తహసిల్దార్, మాపై పదేపదే తప్పుడు నివేదికలు అందిస్తూ మాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మా భూమి మాకు వచ్చేలా చేసి మాకు సరైన న్యాయం చేయాలని బాధితుడు అశోక్ వేడుకున్నాడు.

# తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

## తెలగపల్లి సత్యనారాయణ

**అనంతగిరిజనవరి 15:** తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలగపల్లి సత్యనారాయణ అన్నారు. అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం నా భార్య విద్యుత్తు షాకుతో మరణించారు. నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. టాటా బీమా ఇన్సూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయలు బీమా సౌకర్యం తపాలా శాఖా పాసుబుక్ ఖాతాలోకి జమచేశారు. అట్టి రూపాయలను నా ఇద్దరి కూతుర్ల పేరున పిక్స్ డిపాజిట్ తపాలా శాఖ ఆధ్వర్యంలో జమ చేశానని అన్నారు. కొందరు గ్రామస్తులు 50 లక్షల రూపాయలు వచ్చినాయని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ మానసిక ఒత్తిడికి



కురిసేస్తున్నారని తెలియజేశారు. ఇటువంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని లేదంటే చట్టపరమైన పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. నా పిల్లల భవిష్యత్తు కోసం ఎంతటికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు నా ఇద్దరు కూతుర్లను కంటికి రెప్పలా చూసుకుంటున్నాను ఎకరం పొలం కూడా వాళ్లకు ఇవ్వడం జరిగింది ఇద్దరు కూతుర్లకు రెండింతల వాటా ఇచ్చి నేను ఒక వంతు తీసుకుందామనుకున్నా మాట వాస్తవమే కానీ నేను నా పిల్లలకు ద్రోహం చేసే వ్యక్తిని కాదు గ్రామంలో కొంతమంది సూటి పోటీ మాటలు జీర్ణించుకోలేక పోతున్నానని మండిపడ్డారు ఇకనైనా ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోనని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు... ఇట్టి విషయంపై గ్రామ పోస్ట్ అధికారి కొల్లు జ్యోతిని వివరణ కోరగా ఇద్దరు కూతుర్ల పేరుమీద పది లక్షల రూపాయలు పిక్స్ డిపాజిట్ చేశారని వాస్తవాలు తెలిపారు.

# ఎన్నికైన మాలి సంగ నాయకులను సన్మానం



**కొమరం భీం ఆసిఫాబాద్ :** కౌటాల మండల కేంద్రములో మాలి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా ఎన్నుకోబడిన ఆదే వసంత్ రావ్ జిల్లాప్రధానకార్యదర్శి గా ఎన్నుకోబడిన నీకాడే. గంగారామ్ లను భారతీయ బౌద్ధ మహాసభ తాలుక అధ్యక్షులు కొండగుర్ల దేవాజీ, మండల నాయకులుదుర్గం వెంకటేష్,కొండగుర్ల మారుతి,మానేపల్లి ప్రభాకర్,గాయక్ వాడ్ చౌక్కారావు, చారి గోవింద్రావు షాలువాలతో సన్మానించారు.

# న్యూ ఢిల్లీ స్థానానికి నామినేషన్ వేసిన అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:**వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 10న నోటిఫికేషన్ విడుదల కాగా.. 17వ తేదీ వరకు నామినేషన్‌లకు అవకాశం కల్పించారు. ఇక గడువు సమీపిస్తుండటంతో రాజధానిలో నామినేషన్‌లు జోరందుకున్నాయి. ఇప్పటికే కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఢిల్లీ సీఎం అతిశీ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నామినేషన్ దాఖలు చేశారు.కేజ్రీవాల్ న్యూ ఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఇవాళ ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి కన్నాట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్లి.. అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాగా ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

# ఐటీ రిటర్న్స్ దాఖలుకు నేడే ఆఖరు.. గడువు దాటితే ఏమవుతుందంటే..!



**న్యూఢిల్లీ:**ఇన్‌కం టాక్స్ రిటర్న్స్ దాఖలు చేసేందుకు ఇవాళే ఆఖరు తేది. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లేట్, రివైజ్డ్ ఐటీ రిటర్న్స్‌ను జనవరి 15వ తేదీ లోగా దాఖలు చేయాల్సి ఉంది. ఇవాళే గడువు ముగుస్తు న్నందున ఎలాంటి జరిమానాలు పడకూడదంటే వెంటనే ట్యాక్స్ పేయర్స్ తమ ఐటీ రిటర్న్స్‌ను దాఖలు చేయాలి.ఒకవేళ ఇవాళ ఐటీ రిటర్న్స్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే టాక్స్ పేయర్స్ లీగల్ నోటీసులు, జరిమానాలు, ఇతర తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 31 లోగా ఒరిజినల్ ఐటీఆర్ ఫైల్ దాఖలు చేసిన వాళ్లు మాత్రమే రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఒరిజినల్ ఐటీఆర్‌లో సవరణలు, అప్డేట్స్ ఉంటే రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేస్తారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయకపోతేఅదేవిధంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 31 లోగా ఐటీ రిటర్న్స్ దాఖలు చేయలేకపోయిన వారు డిసెంబర్ 2024 వరకు బీ లేటెడ్ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ బీ లేటెడ్ రిటర్న్ కోసం ఆదాయం రూ.5 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు రూ.1000, ఆదాయం రూ.5 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు రూ.5000 ఆలస్య రుసుము చెల్లించాలి.అంతేగాక సెక్షన్ 234 ప్రకారం 2024 జూలై 31 నుంచి ఔట్‌స్టాండింగ్ టాక్స్‌పై నెలకు 1 శాతం చొప్పున వడ్డీ వేస్తారు. బీ లేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేయడంలో కూడా విఫలమైతే టాక్స్ పేయర్లకు ఇన్‌కం టాక్స్ డిపార్టుమెంట్ నోటీసులు పంపుతుంది. అదనంగా జరిమానాలు కూడా విధిస్తుంది.

# వయనాడ్ విపత్తుపై కేరళ సర్కార్ కీలక నిర్ణయం



**కేరళ :**కేరళ వయనాడ్ గతేడాది సంభవించిన ఘోర విపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ కీ లక నిర్ణయం తీసుకుంది. కొండ చరియలు వి రిగిపడిన ఘటనలో గల్లంతైన వారిని మృ తులుగా ప్రకటించాలని నిర్ణయిం చింది. ఈ మే రకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంతైన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రా యపడింది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరి శీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎమ్ఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరి హారం అందిస్తుంది.కాగా, గతేడాది జులై 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘటనలో సు మారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

# ఆర్మీ అమ్ములపొదిలోకి 100 రోబోటిక్ డాగ్స్



**పుణె:**భారత 77వ సైనిక దినోత్సవం సందర్భంగా మహా రాష్ట్ర పుణె సిటీ నిర్వహించిన ఆర్మీ పరే డ్‌లో రోబోటిక్ డాగ్స్ చేసిన మార్చ్? పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది. ప్రస్తుతం ఆ దృశా ్యలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతు న్నాయి. పుణెలోని బాంబే ఇంజినీరింగ్ గ్రూప్ చెందిన పరేడ్ మైదానంలో ఈ మార్చ్ ఫాస్ట్ జరిగి ంది.భారత సైన్యానికి చెందిన ప్రత్యేక టీమ్ ఈ మార్చ్‌పాస్ట్ నిర్వహించింది. ఈ టీమ్‌లోని సైనికులు నాలుగు పాదాలతో కూడిన 8 రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో ఈ రోబోలు క్రమశిక్షణతో ముందుకు సాగుతుండగా వాటి వెనుకే సైనికులు నడిచారు. రోబోల నడక శైలి వీక్షకులను ఆకట్టుకుంది. నాలుగు పాదాలతో కూడిన ఈ రోబోలను భారత సైన్యం అత్యాధునిక సాంకేతికతతో తయారు చేయించింది.రక్షణ రంగ పరిశీలకులు వీటిని సాంకేతికతను సంతరించుకున్న కుక్కలు అని అంటున్నారు. ఈ రోబోలను ఢిల్లీకి చెందిన ఏరోఆర్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తయారు చేసింది. అందువల్ల వీటికి 'ఆర్క్‌వీ మ్యూల్' అని పేరుపెట్టారు. ఇప్పటివరకు ఏరోఆర్క్ కంపెనీ నుంచి భారత సైన్యం దాదాపు 100 రోబోలను కొనుగోలు చేసింది. ఈ రోబోలకు పెట్టిన పేరులోని %వీఖూజు% అనే పదానికి సవివర అర్థం 'మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్'.ఈ రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేయవచ్చు. స్వయం ప్రతిపత్తితోనూ ఇవి పనిచేయగలవు. పెరీమీటర్లు, సైనిక పహారా, రసాయన సంబంధిత ప్రమాదాలు, బయోలాజికల్ దాడులు, న్యూక్లియర్ పదార్థాల పేలుళ్లు సంభవించినప్పుడు ఆర్క్‌వీ మ్యూల్ రోబోలను మోహరిస్తారు. బాంబులను నిర్వీర్యం చేసేందుకు సైతం వీటిని వినియోగిస్తారు. ఆర్క్‌వీ మ్యూల్ రోబోలో ప్రధానంగా ఐదు భాగాలు ఉన్నాయి.ఈ రోబోలోని కంప్యూట్ బాక్స్ అనే భాగం రోబోకు మెదడులా సాయం చేస్తుంది. ఈ రోబోలో ఒక బ్యాటరీ ఉంటుంది. దీన్ని ఒకసారి ఛార్జ్ చేస్తే రోబో 20 గంటలపాటు పనిచేస్తుంది. రోబో తల వెనుక భాగంలో సెన్సార్స్ ఉంటాయి. వీటి సాయంతో పరిసరాల్లో ఏమేం ఉన్నాయనేది రోబో చూస్తుంది. కాళ్ల సాయంతో రోబో నడకను సాగిస్తుంది. సెకనుకు 3 మీటర్ల వేగంతో ఇవి నడవగలవు. ఈ రోబో బరువు 51 కేజీలు ఉంటుంది.

# టైప్ -2 మధుమేహం.. ఆ డ్రింక్స్ దే తప్పంతా..



**న్యూఢిల్లీ:**'భారత దేశం మధుమేహ రాజధాని..' ఈ మాట వినేందుకు కాస్త ఇబ్బందిగా ఉన్నా నిజం. 30 ఏళ్లకే షుగర్ బారిన పడుతున్న యువత కూడా ఉన్నారు మన దేశంలో.'భారత దేశం మధుమేహ రాజధాని..' ఈ మాట వినేందుకు కాస్త ఇబ్బందిగా ఉన్నా నిజం. 30 ఏళ్లకే షుగర్ బారిన పడుతున్న యువత కూడా ఉన్నారు మన దేశంలో. శారీరక శ్రమ లోపించడం, తీసుకునే ఆహారం.. అనారోగ్యకర అలవాట్లు.. ఇవీ టైప్-2 డయాబెటిస్ కు కారణాలు. వీటికితోడు మరో పెద్ద కారణం కూడా ఉంది. అది అందరికీ తెలిసిందే. కానీ అవాయిడ్ చేయలేనంత వ్యసనంగా మారిపోయింది.కూల్ గా ప్రాణాలు తోడేస్తాయి.. కూల్ డ్రిక్స్ గురించి చెప్పాలంటే ఈ మాట సరిగ్గా సరిపోతుంది. ఒకటా రెండా.. ఏ ఫంక్షన్ చూసినా కూల్ డ్రింక్ లేకుండా ఉండదు. అందుకే భారత దేశం మధుమేహ రాజధాని అయిందా? అనే అనుమానం కలుగుతుంటుంది.శీతల పానీయాలు.. చక్కెర కంటెంట్ తో కూడినవి. ఇదే టైప్-2 డయాబెటిస్ కు దారితీస్తోంది. సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. ఒకవిధంగా చెప్పాలంటే కూల్ డ్రింక్స్ కూడా అంతే. అయినా ప్రజలు మానడం లేదు. చివరకు అదే చాలామందిలో టైప్ -2 డయాబెటిస్ కు దారితీస్తోంది.ఆకర్షణలో పడిపోయి..ఏదైనా వస్తువును కొనాలంటే దానిపట్ల మనం ఆకర్షితులయ్యేలా చేయాలి. శీతల పానీయాల సంస్థలు ఇదే విధంగా చేస్తున్నాయి. తమ టార్గెట్ అయిన ప్రజలను ఆకట్టుకోవడానికి వివిధ రూపాల్లో అడ్వర్టయిజ్ మెంట్లు ఇస్తున్నాయి. ఇలా కూల్ డ్రింక్స్ అతిగా తీసుకోవడం చివరకు ఎలాంటి ప్రభావాలకు గురవుతున్నారో నివేదిస్తూ ఓ అధ్యయన వెలువడింది. దీనిని చదివితే కొందరైనా కూల్ డ్రింక్స్ ను తాగడం మానేయడం ఖాయం.

శీతల పానీయాలు తాగుతూ.. ఏడాదిలో దాదాపు 22 లక్షల మంది టైప్-2 మధుమేహంతో బాధపడుతున్నారని, 12 లక్షల మందికి గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయని అమెరికాకు చెందిన టఫ్ట్ యూనివర్సిటీ పేర్కొంది. 2020లో వాషింగ్టన్ విశ్వవిద్యాలయం ఈ చక్కెర పానీయాలను తీసుకున్న తర్వాత 9.8 శాతం మంది టైప్ -2 డయాబెటిస్‌తో బాధపడుతున్నారని తేల్చింది.

# మళ్లీ పెరగనున్న రీచార్జ్ ధరలు..?



**న్యూఢిల్లీ:**ఇండియాలో మొబైల్ వినియోగం రికార్డ్ స్థాయికి చేరింది. జియో వచ్చిన తర్వాత జనాలను నెట్‌కి బానిస చేసింది. ఇండియాలో మొబైల్ వినియోగం రికార్డ్ స్థాయికి చేరింది. జియో వచ్చిన తర్వాత జనాలను నెట్‌కి బానిస చేసింది. ఒకప్పుడు 1 జీబీ డేటా రీచార్జ్ చేసుకోవాలంటే ఆలోచించే వారు. కానీ ఇప్పుడు ప్రతి రోజు రెండు మూడు జీబీ డేటాను వినియోగిస్తున్నారు. ఒకప్పుడు డేటా రిచార్జ్ రేటు చాలా ఎక్కువగా ఉండేది అనుకుంటారు. కానీ ఇప్పుడు రిచార్జ్ చేస్తున్న మొత్తంతో పోల్చితే అప్పుడు వినియోగదారులు డేటా పై పెట్టిన ఖర్చు చాలా తక్కువ అని చెప్పాలి. ప్రతి నెల సగటున రూ.300 నుంచి రూ.400 ల వరకు మొబైల్ వినియోగదారులు డేటా కోసం ఖర్చు చేస్తున్నారు.గత ఏడాదిలో ఇండియాలో మొబైల్ యూజర్లకు అన్ని కంపెనీలు షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా జియో కంపెనీ పెంచిన రేట్లకు వినియోగదారులు ఢీలా పడిపోయారు. ఈ స్థాయిలో రేట్లను పెంచడం ఏంటి అంటూ కొందరు బీఎస్ఎన్ఎల్‌కి మారాలని నిర్ణయించుకున్నారు. లక్షల మంది జియో యూజర్లు వెళ్లి పోయారు అంటూ ప్రచారం జరిగింది. అయినా కొత్తగా జియోకు వచ్చిన వారు అదే స్థాయిలో ఉన్నారు. కేవలం జియో, ఎయిర్‌టెల్ మాత్రమే నాణ్యమైన నెట్‌ను ఇస్తున్న కారణంగా ఆ నెట్‌వర్క్‌లు ఎంతగా డేటా రేటు పెంచినా కూడా రీచార్జ్ విషయంలో అస్సలు తగ్గడం లేదు.2024లో డేటా రేట్లను పెంచిన మొబైల్ ఆపరేటింగ్ సంస్థలు మరోసారి రీఛార్జ్ రేట్లను పెంచే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. డేటా రేట్ల విషయంలో ఇప్పటికే వినియోగదారుల నెత్తిన పెద్ద బండరాయి పెట్టినట్లుగా గత ఏడాది పెంపుదల ఉంది. ఇప్పుడు మరోసారి రీచార్జ్ ధరలను పెంచబోతున్నట్లు తెలుస్తోంది. 2025లో అన్ని కంపెనీలు సగటున 10% రేట్లను పెంచేందుకు గాను సిద్ధం అవుతున్నాయి. ఒకటి రెండు వారాల్లో ఈ నిర్ణయంను ఏదో ఒక కంపెనీ వెలువరించే అవకాశం ఉంది.ఒక కంపెనీ రేట్లను పెంచితే మిగిలిన అన్ని నెట్‌వర్కింగ్ కంపెనీలు తమ రీచార్జ్ రేట్లను పెంచే అవకాశాలు ఉన్నాయి. ప్రతి నెలకు ఇంట్లో కనీసం రెండు ఫోన్‌లు ఉంటే రూ.500 లు రీచార్జ్‌కే ఖర్చు అవుతున్నాయి. ఇంట్లో నాలుగు ఫోన్‌లు ఉంటే రూ.1000 లు మొబైల్ రీచార్జ్‌లకు అవుతున్నాయి. ఈ భారం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇండియాలో అత్యధిక కస్టమర్స్ ఉన్న ఎయిర్ టెల్, జియో సంస్థలు రేట్ల పెంపు వల్ల దాదాపు 25 శాతం అధిక లాభాలను సొంతం చేసుకునే ఉన్నాయి.

# కుంభమేళా ఆర్థిక లెక్కలు తెలిస్తే ఆశ్చర్యపోతారంతే



**న్యూఢిల్లీ:**ఇంత భారీ కార్యక్రమం ఒకటి జరుగుతన్నప్పుడు ఆర్థిక అంశాలు రాకుండా ఎందుకు ఉంటాయి చెప్పండి. వాటికి సంబంధించి లెక్కల్ని చూస్తే..చూడముచ్చట అధ్యాత్మిక కార్యక్రమం జరుగుతుంటే పాడు లెక్కలు వేస్తారా? అన్న భావన కలుగొచ్చు. కానీ.. అది నిజం. ఎందుకంటే ప్రతి అంశంలోనూ ఆర్థికం ఉంటుంది. ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరిగే కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు హాజరవుతారు. నిన్నటి రోజున (మంగళవారం) జరిగిన మొదటి పవిత్ర స్నానానికి 3-4 కోట్ల మంది భక్తులు హాజరైనట్లుగా చెబుతున్నారు. మొత్తంగా ఈ కుంభమేళాకు ఈసారి దగ్గర దగ్గర 40 కోట్లకు పైగా ప్రజలు హాజరవుతారని చెబుతున్నారు.ఇంత భారీ కార్యక్రమం ఒకటి జరుగుతన్నప్పుడు ఆర్థిక అంశాలు రాకుండా ఎందుకు ఉంటాయి చెప్పండి. వాటికి సంబంధించి లెక్కల్ని చూస్తే.. ఔరా అనుకోకుండా ఉండలేం. గంగా.. యమునా.. సరస్వతి నదుల సంగమ ప్రదేశమైన త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం చేయటం తెలిసిందే. మొత్తం 45 రోజుల పాటు సాగే ఈ మెగా అధ్యాత్మిక కార్యక్రమంలో మొత్తం ఆరు పవిత్ర స్నానాలు జరుగుతాయి. అందులో మొదటిది జనవరి 13 కాగా.. రెండో పవిత్ర స్నానం జనవరి 14 జరుగుతుంది. మూడో పవిత్ర స్నానం జనవరి 29న.. నాలుగో పవిత్ర స్నానం ఫిబ్రవరి 3న జరగ్గా.. ఐదో పవిత్ర స్నానం ఫిబ్రవరి 12న జరగనుంది. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజు కుంభమేళా చివరి పుణ్య స్నానంతో కుంభమేళా పూర్తి కానుంది.సనాతన ధర్మానికి చెందిన 13 అఖాడాలకు చెందిన సాధువులు ఒక్కొక్కరుగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. ఈ కుంభమేళా కారణంగా ఉత్తరప్రదేశ్ కు భారీగా ఆదాయం సమకూరనుంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం రూ.7వేల కోట్లు ఖర్చు చేయగా.. ఈ కార్యక్రమం కారణంగా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయం రానున్నట్లుగా అంచనా వేస్తున్నారు.కుంభమేళాకు హాజరయ్యే భక్తులు సగటున రూ.5వేలు ఖర్చు చేస్తే.. రూ.2 లక్షల కోట్లు.. అదే ఈ ఖర్చు రూ.10వేలు దాటితే రాష్ట్ర యఆదాయం రూ.4 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. 2019లో జరిగిన అర్ధ కుంభమేళా సమయంలో యూపీ రాష్ట్ర ఆర్థికవ్యవస్థను పరిపుష్టం చేసింది. ఎందుకంటే.. అప్పట్లోనే రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. అప్పట్లో జరిగిన ఈ అధ్యాత్మిక కార్యక్రమానికి 24 కోట్ల మంది హాజరైనట్లుగా పేర్కొన్నారు. ఇప్పుడు అర్థమైందా? కుంభమేళాలో ఎంత భారీ ఆర్థిక అంశాలు దాగి ఉన్నాయో?

# బంగ్లా మాజీ ప్రధాని సోదరి కుమార్తె బ్రిటన్ లో రాజీనామా.. అసలేం జరిగింది?



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఆర్థిక వ్యవహారలపై ఆరోపణలు రావడంతో తులిప్ సిద్దిఖీ సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఇటీవల బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఎపిసోడ్ ఎంత చర్చనీయాంశం అయ్యిందనే సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆమెతో ఆర్థిక వ్యవహారాలపై ఆమె సోదరి రెహానా కుమార్తె తులిప్ సిద్దిఖీ పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బ్రిటన్ లో లేబర్ పార్టీ తరుపున పార్లమెంట్ సభ్యురలిగా ఉన్న తులిప్ కీలక నిర్ణయం తీసుకున్నారు.అవును... బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఆర్థిక వ్యవహారలపై ఆరోపణలు రావడంతో తులిప్ సిద్దిఖీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా.. బ్రిటన్ అవినీతి నిరోధక శాఖ మంత్రిగా ఉన్న ఆమె తన పదవికి రాజీనామా చేశారు. దీంతో... అసలు ఏమి జరిగింది అనే విషయం చర్చనీయాంశంగా మారింది.

వివరాల్లోకి వెళ్తే... మాజీ ప్రధాని షేక్ హసీనాపై మనీలాండరింగ్, అవినీతి అనుమానాలతో బంగ్లాలో నూతన ప్రభుత్వం ఇటీవల దర్యాప్తు చేపట్టింది. ఆ దర్యాప్తులో తులిప్ సిద్దిఖీ పేరును అక్కడి ప్రభుత్వం దర్యాప్తులో చేర్చింది. 12.65 బిలియన్ డాలర్ల అణువిద్యుత్ ఒప్పందానికి సంబంధంచి ఆర్థిక అవకతవకలు జరిపినట్లు ఆరోపణలు వినిపించాయి.ఈ ఒప్పందంపై షేక్ హసీనా, తులిప్ సిద్దిఖీ లబ్ధిపొంది ఉండవచ్చని బంగ్లాదేశ్ అవినీతి వ్యతిరేక కమిషన్ పేర్కొంది. దీంతో... బ్రిటన్ ప్రభుత్వ స్వతంత్ర నైతిక సలహాదారులను ఆమె సంప్రదించారు. ఇదే సమయంలో తూర్పు లండన్ లో ఒకప్పుడు ఆమె ఉన్న ఇళ్లు.. ఇప్పుడు ఆమె సొంతం అవ్వడంపైనా చర్చ జరుగుతుందని అంటున్నారు.వాస్తవానికి ఆ ఇంట్లో 2009 నుంచి తులిప్ నివసించారు. బంగ్లా ప్రభుత్వం తరుపున న్యావాదిగా పనిచేసిన మొయిన్ ఘనీ దాన్ని ఆమె కుటుంబానికి ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. 2004 తులిప్ సొంతం చెసుకున్న ఆస్తి హసీనా పార్టీ అవామీ లీగ్ కు చెందిన ఓ వ్యక్తికి చెందినదని చెబుతున్నారు.వాస్తవానికి తనపై వచ్చిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలను ఆమె మొదటి నుంచి ఖండిస్తూ వచ్చారు. ఈ సమయంలో బ్రిటన్ ప్రధాని ఖేర్ స్టార్మర్.. తులిప్ కు మద్దతుగా నిలిచారు. ఈ సమయంలో లేబర్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆమెకు ఆర్థిక సేవల పాలసీ పోర్ట్ ఫోలియోను అప్పగించారు.ఈ శాఖ.. మనీలాండరింగ్ కు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షిస్తుంది. ఈ సమయంలో తాను ఆ పదవిలో కొనసాగడం సహేతుకం కాదని భావించిన సిద్దిఖీ తన పదవికి రాజీనామా చేశారు.

# పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా మకరజ్యోతి దర్శనం పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**మకర సంక్రాంతి సందర్భంగా పలు దేవాలయాల్లో పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 15** :మకర సంక్రాంతి సందర్భంగా అయ్యప్ప స్వామి దీక్ష పరులు పవిత్రంగా చేసుకునే మకరజ్యోతి దర్శనాన్ని కనుల పండుగల నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, సహాయ పూజారి బృందావనం నరసింహ మూర్తి ల ఆధ్వర్యంలో తెల్ల వారు జాము నుండే పూజలు నిర్వ హించారు. శబరిమలై జ్యోతి దర్శనం మాదిరి పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో జ్యోతి దర్శనం నిర్వహించారు. మకర జ్యోతి దర్శనంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. దేవస్థానం ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, కనగాల రాంబాబు, బందెల శ్రీనివాస్, కాల్వ భాస్కరరావు,
మిర్యాల కమలాకర్, భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేసిన కొత్వా ల దంపతులుమకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం కొత్వాల తో పాటు సతీమణి లికొ త్వాల విమలాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు పాత పాల్వంచ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మైసమ్మ తల్లి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకర్ విద్యార్థి కీ.శే.శేనగా రాంపోవర్ ఫోటో కు ఘనమైన నివాళ్లు అర్పించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 15** :కొత్తగూడెం విద్యానగర్ కాలనీజిల్లా,విద్యానగర్ కాలనీకి చెందిన శేనగా లక్ష్మణ్ కుమారుడు స్థానిక నలంద జూ.కాలేజీలో చదువుతూ మొదటి సంత ్సరం స్టేట్ ర్యాంక్ సాధించినాడు.రెండవ సంత్సరం చదువుతుండగా కాలేజీ యాజ మాన్యం పెట్టె ఇబ్బందులకు ఇటీవలా ఆత్మహత్య చేసుకొన్న విషయం తెలిసిందే కీ.శే.శేనగా రాం పోవర్ దశ,దిన కర్మకు హాజరు అయ్యి,విద్యార్థి ఫోటోకు, శ్రద్ధాంజలి ఘటించి, ఘనమైన నివాళ్లు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాదిగ జే.ఏ.సి.స్టేట్ జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంబూరి శివ, యస్.సి.యస్.టి.ఉద్యగుల సంఘం కల్చరర్ అసోసియేషన్ కన్వీనర్ మేదర వెంకటముత్యం,వివిధ సంఘాల నాయకులు బానోత్ బిక్కు లాల్ తదితరులు పాలుగోన్నారు

# పాల్వంచలో ఐ ఎఫ్ టి యు పోస్టర్ ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 15** :పాల్వంచ ఈనెల 18న కొత్తగూడెం క్లబ్ లో జరిగే 2 ఐ ఎఫ్ టి యు ల విలీన రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో పోస్టర్
ఆవిష్కరణలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు జె సీతారామయ్య పాల్గొన్న జిల్లా కార్యదర్శి రాసుద్దీన్,సహాయ కార్యదర్శి.సంజీవ్ ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు,జిల్లా నాయకులు వాసు మంకెన వెంకటేశ్వర్లు మరియు లోకల్ నాయకత్వం పాల్గొన్నారు.

# కీ.శే.అల్లాడి రామేశం ద్వాదశదినకర్మ సందర్భంగా అన్నదానము



**కోరుట్ల , జనవరి 15**:కీ. శే. అల్లాడి రామేశం ద్వాదశదిన కర్మ సందర్భంగా, కుమారులు అల్లాడి ప్రవీణ్, మహేష్ కుటుంబ సభ్యులు కోరుట్ల మున్సిపల్ కార్మికులకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం,అన్నదానం చేయడం ఆదర్శనీయమైన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, వేములవాడ రాజరాజేశ్వర ఆలయం ముందు ఉన్న యాచకులకు అన్నదానం చేసి, వారి సేవా మనోభావాన్ని చాటారు. అల్లాడి రామేశం కి స్వర్గలోక ప్రాప్తి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఈ మానవతా కార్యక్రమాలను కొనసాగిస్తూ, వారికి స్మరణీయమైన సంతృప్తి చెందించడంలో కుటుంబ సభ్యుల కృషి ప్రశంసనీయమైనదని పలువురు కొనియాడారు

# బీజేపీ చర్ల మండలం నూతన అధ్యక్షులు గా నూపా రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 15** :చర్ల మండలం బీజేపీ నూతన అధ్యక్షులు గా నూపా రమేష్ ను బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. నూపా రమేష్ మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి నాకు అప్పగించిన ఈ బాధ్యత ను మరియు పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి పార్టీ ని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తూ నా కార్యవర్గం ని బలపర్చి ముందుకు తీసుకు వెళ్తానని. నాకు పార్టీ బాత్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు మరియు నాకు సహాయ సహకారాలు అందించిన నా కార్యకర్తలకు ధన్యవాదములు తెలుపుతున్నాను.బీజేపీ చర్ల మండలం అధ్యక్షులునూపా రమేష్

# డయాలసిస్ యూనిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 15 :** కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అదనంగా కేటాయించబడిన డయాలసిస్ యూనిట్లను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ జితేశ్విని పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రతి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఔట్ పేషెంట్ వార్డులో ఎక్సే యంత్రం పనిచేయకపోవటానికి గమనించి దీనిని ఎందుకు వాడటం లేదు అని సిబ్బందిని



ప్రశ్నించారు, అది పాడైందని సిబ్బంది చెప్పగా కొత్త ఎక్సే యంత్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో ఎంతమంది డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారు అని తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో చేపడుతున్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ పనులను త్వరితగతిని పూర్తి చేసి డయాలసిస్ యూనిట్లు ప్రజల అవసరానికి ఉపయోగపడేలా త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా క్యాజువాలిటీ వార్డును మరొక చోటికి షిఫ్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ పరిశీలనలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ అండ్ బి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అది నిజమని నిరూపిస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..



**హైదరాబాద్ :** కరీంనగర్ జిల్లా రివ్యూ మీటింగ్‌లో కరీంనగర్ ఆర్డీవో విధులకు ఆటంకం కలిగించినట్లు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. నేను ఏ ఒక్క తప్పు చేసినా నన్ను ఉరి తీయండి.. చావడానికి రెడీగా ఉన్నానని ఆయన తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు.. చమ్మా మినిస్టర్‌వి. అసలు నీకు దమాక్ ఉందా..? కోర్టుకు పోగానే జడ్జి బెయిల్ ఇచ్చి బయటకు పంపిండు. బేకర్ కేసులు అని తిట్టిండు. నన్ను కలెక్టర్ పిలిస్తే పోయాను. కరీంనగర్ ఆర్డీవోతో నా మీద పిటిషన్ వేయించారు. ఆర్డీవో ఎట్ల ఉంటడో కూడా తెలియదు. నా జీవితంలో ఆయనతో మాట్లాడలేదు. ఆయన డ్యూటీకి ఆటంకం కలిగించినట్లు ఫిర్యాదు చేశారు. నేను ఛాలెంజ్ చేస్తున్నా.. ఆర్డీవోను డిస్టర్బ్ చేయించినట్టు ఒక్క వీడియో క్లిప్ చూపిస్తే.. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను. నేను ఏ ఒక్క తప్పు చేసినా నన్ను ఉరి తీయండి.. చావడానికి రెడీగా ఉన్నా.. తెలంగాణ ప్రజలు, రైతుల కోసం. కానీ అన్యాయంగా కేసులు పెట్టి.. లోపల నూకి ఇబ్బంది పెడుదామనుకుంటే, భయపడి కౌశిక్ రెడ్డి మాట్లాడడు అనుకుంటే.. మిస్టర్ రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకో.. దిస్ ఈజ్ కౌశిక్ రెడ్డి..ప్రసక్తే లేదు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 15:** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని నిర్వహించినఐలపూర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు బహుమతులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందిస్తున్నానని యువకులు క్రీడల్లో రాణించాలని కోరారు ఈ పోటీల్లో 11 జట్లు పాల్గొన్నాయి విన్నర్ గా ఆర్ఆర్ వై జట్టు నిలవగా రన్నర్ గా జె బి వై జట్టు నిలిచాయి ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలేటి మహిపాల్ రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరిపిల్లి అజయ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నాగునూరి గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క సుధీర్ తదితరులు పాల్గొనగా స్పాన్సర్ గా కరిపెల్లి అజయ్ రెడ్డి వ్యవహరించారు

# ఆరోగ్య సంక్రాంతి మకర సంక్రాంతి భారతీయులకు పంటకోతల పండుగ

**హైదరాబాద్ :** మకర సంక్రాంతి భారతీయులకు పంటకోతల పండుగ. అంతేకాదు ఇక్కడినుంచి చలి తగ్గి పగటికాలం పెరుగుతుంది. అందుకే ఈ పండుగలో సూర్యుడి ఆరాధన ప్రధానంగా ఉంటుంది. పంటకోతల పండుగ కాబట్టి, సంక్రాంతి అంటే నోరూరించే తీపి, కారపు వంటకాల మిశ్రమం. తెలంగాణలో ప్రధాన వంటకాలైన పొంగల్, నువ్వుల లడ్డూలు, సకినాలు నోటికి రుచితోపాటు శరీరానికి ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తాయి. సంక్రాంతి సందర్భంగా ఆరుబయట పతంగులు ఎగరవేయడం వల్ల శరీరానికి తగినంత సూర్యరశ్మి సోకుతుంది. విటమిన్ డి వంటబడుతుంది.నువ్వుల లడ్డుసంక్రాంతి వంటల్లో తప్పకుండా ఉండే మిఠాయి నువ్వుల లడ్డు. నువ్వులు, బెల్లం, పల్లీలు, యాలకుల పొడితో చేసే ఈ లడ్డూలు తియ్యదనంతోపాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తాయి. నువ్వులు ఎన్నో విటమిన్లు, ప్రొటీన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటి ఆక్సిడెంట్స్‌కు నెలవులు. ఇవి రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను, రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. జీర్ణశక్తిని పెంచుతాయి. నువ్వులు శక్తి



వనరులు కూడా! ఇక బెల్లం బరువు తగ్గడానికి, డయాబెటిస్, కొలెస్ట్రాల్ నిర్వహణకు దోహదపడుతుంది. ఊపిరితిత్తులకు మేలుచేస్తుంది. ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే పల్లీలతో కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు గుండె ఆరోగ్యానికి మేలుచేస్తాయి.పొంగల్దక్షిణ భారతదేశంలో ఇష్టంగా తినే ఆహార పదార్థం పొంగల్. బియ్యం, పెసరపప్పు, మిరియాలు, ఇంగువ, కరివేపాకు, జీలకర్ర, అల్లంతో దీన్ని తయారుచేస్తారు. పొంగల్‌లో వాడే పెసరపప్పులో ప్రొటీన్లు, ఫైబర్, ఫోలేట్, విటమిన్ కె, సి సమృద్ధిగా ఉంటాయి. పెసరపప్పు.. మధుమేహం, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుతుంది. కాలేయం ఆరోగ్యానికి అండగా నిలుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇంగువ జీర్ణ సమస్యలకు మంచి ఔషధం. కరివేపాకు జీర్ణకోశ రుగ్మతలు, మొలలు, ఒంటినొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అల్లం చలికాలంలో పీడించే జలుబు, దగ్గు, కీళ్లనొప్పులను నివారిస్తుంది.సకినాలుజిఉత్తర తెలంగాణలో సంక్రాంతి పండుగ ప్రత్యేక పిండివంట సకినాలు. బియ్యంపిండి, వాము, నువ్వులు ప్రధాన సంబారాలు. ఈ పదార్థాల్లో ఫైబర్, ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. వాము కఫాన్ని తగ్గిస్తుంది. నువ్వులు ఎముకలు కొరికే చలిని కాచుకునేందుకు తగిన ఉష్ణాన్ని అందిస్తాయి.

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైన, ధర్మమైన సామాజిక ఉద్యమం



## రామవరం, మాదిగ సంక్షేమ సంఘం లో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 15 :**
కొత్తగూడెం కేంద్రంలోని రామవరం పట్టణంలో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సంపూర్ణ మద్దతు ప్రకటించిన పలు సంఘాలు. ప్రముఖ విద్యావేత్త, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి అధ్యక్షతన రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన “రౌండ్ టేబుల్ సమావేశం” లో పాల్గొన్న ప్రజాస్వామ్యిక, అభ్యుదయ, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ దండోరా పేరుతో ముప్పై ఏండ్లుగా, చేస్తున్న ఉద్యమం, న్యాయమైన, ధర్మమైన, రాజ్యాంగ బద్ధ,శాంతియుత పోరాటం అని, ఇది పలు కుల సంఘాల ఏర్పాటు తో పాటు ఆయా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిందని, అంతే కాకుండా గుండెజబ్బుల పిల్లల కోసం, వికలాంగుల హక్కుల కోసం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట పునరుద్ధరణ కోసం, సమాజంలో ఉన్న పలు బహుజనుల హితం కోసం ఎన్నో పోరాటాలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలతో పాటు అందరి హృదయాలను కదిలించిందని, అందుకే అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చామని, విషయంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఈ ఉద్యమానికి ముగింపు పలకాలని అభిప్రాయ పడుతూ, ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక కార్యక్రమానికి మద్దతునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంఘాల జాతీయ నాయకులు తూముల శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు, యువ న్యాయవాది బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంకుబాపన అనుదీప్ , మైనారిటీ నాయకులు షబ్బీర్, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దూడల బుచ్చయ్య, గిరిజన సంఘం నాయకులు బాణోత్ బిక్కులాల్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకటేశ్వర్లు, తొలి తరం దండోరా ఉద్యమ రథసారధి చాట్ల హనుమంతరావు, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, మాదిగ ఐక్య వేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్, తెలంగాణ ఉద్యమకారులు, మాదిగ కళా మండలి రాష్ట్ర కార్యదర్శి సిద్దెల హుస్సేన్, గాయకులు చర్ల నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమ నేత గూడెల్లి యాకయ్య, మాల సంఘం నాయకులు బాలకృష్ణ, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్, సలిగంటి బాబు, రామవరం పరిరక్షణ సభ్యులు ముస్తఫా, మైనార్టీ సంఘం నాయకులు షబ్బీర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డప్పు కుమార్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, సావటి స్వామి, కొత్తూరు మదనయ్య, కూరగాయల శ్రీనివాస్, చెనిగారపు కుమారస్వామి, మల్లారపు కొమరయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొప్పుల రమేష్, బొంకూరి పోశం, శనిగారపు కుమార్, చాట్ల రామారావు, పెరిక కిరణ్, ఇల్లందుల పోచయ్య, సమ్మన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజశేఖర్, హరిబాబు, మిరియాల వెంకటేశ్వర్లు, మద్దికుంట గణేష్,డప్పు కళాకారులు చర్ల కుమార్, శంకర్ ,దాసరపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుని మృతి పండగ పూట కుటుంబంలో విషాదం



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 15,** బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన కావిడే నవీన్ (26 ) సోమవారం రోజున పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి దేవయ్య తల్లి లక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం నవీన్ కొంతకాలంగా తాగుడు బానిసై, అప్పులు చేసి కుటుంబమును పట్టించుకో కపోవడంతో మందలించామని దీంతో మనస్థా పం చెందిన నవీన్ పురుగుల మందు సేవించగా ఆసుపత్రికి తీసుకు వెళు తున్న క్రమంలో మార్గం మధ్యలో మరణించాడని తెలిపారు. తల్లిద ండ్రులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బెజ్జూరు మండల ఎస్సై కొట్టే ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన కార్యక్రమం



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా:డిసెంబర్ 15,** బెజ్జూర్ మండల ఎస్సై కొట్టే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో భాగంగా సలుగుపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలను, నివారణ చర్యలను గురించి అవగాహన కల్పించారు. వాహనాలను నడిపేవారు హెల్మెట్ మరియు డ్రైవింగ్ లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని, తాగి వాహనం నడప రాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాన్ని నడపాలని అన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడప రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# కొమరం బీమ్ జిల్లాలో జోరుగా ఇసుక అక్రమ రవాణా చోద్యం చేస్తున్న అధికారులు

**ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలలో, వాగులలో తవ్వకాలు**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 15,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో యాదేచ్ఛగా ప్రతిరోజు రాత్రినక పగలనక ఇసుక, మట్టి (మొరం )జోరుగా అక్రమ రవాణా సాగుతున్నది.ప్రభుత్వ అనుమతులు లేకుండా దళారులు అక్రమంగా ఇసుక తవ్వి, ప్రాణహిత చేవెళ్ల కాలువ మట్టి, (మొరం )తీసుకోకెళ్ళి సొమ్ము చేసుకుని లబ్ది పొందుతున్న, అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు.ప్రభుత్వ ఖజానా కు నష్టం కలిగిస్తున్నారు.దీనికి కొందరు రాజకీయ నాయకులు అండగా ఉండి లక్షల రుపాయలు సంపాదించుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటూనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్, సిర్పూర్, తాడేపల్లి కౌటాల, చింతల మానేపల్లి, దహెగాం, బెజ్జూర్, ఆయా మండలాల వాగులనుండిట్రాక్టర్లతో, లారీ లతో యాదేచ్ఛగా అక్రమ రవాణా సాగుతున్న మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తూ, పిర్యాదులు, సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని, ప్రజలు సమాచారం ఇచ్చిన చర్యలు తీసుకోకుండా అక్రమ దారులకు, దళారులకు కొమ్ముకాస్తూ ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా అధికారులు జవాబుదారిగా పారందర్శకంగా విధులు నిర్వహిస్తే అక్రమ రవాణాను అరికట్టవచ్చునని ప్రజలు కోరుతున్నారు. అరికట్టని యెడల భూ గర్భ జలాల అడగంటి నీటి లభ్యత తగ్గిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధితజిల్లా అధికారులు స్పందించి ఇసుక, మొరం మట్టి అక్రమ దారులపై అండగా ఉంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అనధికారికంగా విధులకు గైహాజరైన నల్గొండ జిల్లా, గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది

**అందరిని ఉద్యోగాల నుండి తొలగించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**గుర్రంపోడు : జనవరి 15**

ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గుర్రంపోడు ప్రాథ మిక వైద్య కేంద్ర ఆరోగ్య సిబ్బంది అందరిని రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది.బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు. ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం సోచనియమని కలెక్టర్ అన్నారు.కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు.కాంటాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మ లను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం , వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి,సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని ,అందువల్లనే అందరినీ విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి

**సిర్పూర్(టి) తాహసిల్దార్ శ్రీనివాస్**



**“సిర్పూర్ టౌన్:జనవరి 15,** డిస్ట్రిక్ స్టాఫ్ రిపోర్టర్ కబీర్” కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్, రెవెన్యూ, ఉపాధిహామీ అధి కారులకు,పంచాయతీ సెక్రటరీలకు,వ్యవసాయ అధి కారులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్ ముఖ్య అతి థిగా పాల్గొని ఎంపీడీవో పి,సత్యనారాయణ,వ్యవ సాయ అధికారి గిరీష్ లతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,విధివిధానాలపై ప్రభుత్వం నిర్దేశించిన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యం లో మండల స్థాయి అధికా రులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నా రు.గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని,అదే విధంగా ఈ నెల16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని,అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని,21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని 21నుంచి 25 వరకు డేటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీలు, మౌలిక సదుపా యాలను ఏర్పాటు చేసు కోవాలని,అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని,గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్లను, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి,అర్జీలను స్వీకరించాలని,ఈ సర్వే,గ్రామసభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వ హించాలని,విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ అధికారులు పంచాయతీ సెక్రెటరీలు, వ్యవసాయ అధికారులు, ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

# మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు కు అభినందనల వెల్లువలు




**కాగజ్ నగర్ :జనవరి 15,** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ పట్టణంలోతెలంగాణ రాష్ట్ర ంలో ఉన్న మాలి కులస్తులతో రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకోబడినరాష్ట్ర అధ్యక్షులు లేండుగురే శ్యాం రావును మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ గోదావరిఖని లారిఅసోసియేషన్, ప్రధానకార్యదర్శి మాలి సంఘం నాయకులు గుర్లె బాబురావు పద్మ కౌటల మండలం నందికొండ గ్రామస్థులు మోర్లె వెంకటేష్, శోభ రెబ్బన మండలం పుంజుమెరగుడ గ్రామస్థులు గుర్లె కాశయ్య విజయలక్ష్మి చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామస్థులు మాలి సంఘం నాయకులు గుర్లె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సిర్పూర్ నియోజకవర్గంలోనిఇటిక్యాల పహాడ్ గ్రామంలో జనావాసంలోకి పెద్దపులి



**కాగజ్ నగర్ :జనవరి 15,** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలం ఇటిక్యాల పహాడ్ గ్రామంలోని ప్లాంటేషన్ సమీపంలో పెద్దపులి అడుగుజాడలు కనిపించాయి. గత కొన్ని రోజుల క్రితం అమృత్ గూడ, అంతర్గావ్ మహారాష్ట్ర శివారు ప్రాంతంలోని పులిని బంధించిన విషయం తెలిసిందే. పులి మళ్లీ తిరిగి రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు పులి సంచరించే ప్రాంతాన్ని పరిశీలించారు. పులి పాదముద్రను గుర్తించారు.

# మీకు డయాబెటిస్ ఉందా.. ఈ కంటి సమస్యలతో జాగ్రత్తగా ఉండండి!



**హైదరాబాద్ :** ఎంత సంపద, మరెంత పెద్ద బలగం ఉన్నా మనిషికి ఒక్క కంటిచూపు లేకపోతే జీవితం చీకటిమయమే. మన శరీరంలో ప్రతి అవయవమూ ముఖ్యమైందే. దేని ప్రాధాన్యం దానికి ఉంటుంది. అన్నీ ఉన్నా కంటిచూపు లేక పోతే మాత్రం అంతా శూన్యంలానే ఉంటుంది. అందుకే ‘సర్వేంద్రియాణాం నయనం ప్రధానం’ అన్నారు. అయితే, అవగాహన లోపమో, లేదా నిర్లక్ష్యం వల్లో కానీ ఈ మధ్యకాలంలో మధుమేహం కారణంగా చాలా మంది కంటిచూపును కోల్పోతుండటం బాధాకరం. ఈ నేపథ్యంలో మధుమేహానికి కంటిచూపునకు సంబంధం ఏంటి? మధుమేహం చూపుపై ఏమేరకు ప్రభావం చూపుతుంది? షుగర్ వ్యాధిగ్రస్తులు కంటి చూపు కోల్పోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాల గురించి తెలుసుకుందాం.డయాబెటిస్ (మధుమేహం) వచ్చిన 10 సంవత్సరాలలో కచ్చితంగా కంటిచూపు దెబ్బతినే అవకాశం ఉంటుంది. అదే జువెనైల్ డయాబెటిస్ అంటే పుట్టుకతోనే షుగర్ ఉన్నవారికి కంటిచూపు సమస్యలతోపాటు మానసిక, శారీరక ఇబ్బందులు కూడా తలెత్తుతాయి. అంతేకాకుండా కిడ్నీ వంటి అవయవాలు సైతం ప్రభావితమవుతాయి. సాధారణంగా మధుమేహం వల్ల కంటి రక్తనాళాల లోపలి భాగంలో ఉండే ‘ఎండోథీలియం’ దెబ్బతింటుంది. దీంతో కంటికి రక్త సరఫరా తగ్గుతుంది. ఫలితంగా కంటిచూపు మందగిస్తుంది. ఇంకా కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తులు వంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతింటాయి.జువెనైల్ డయాబెటిక్స్‌లో%పుట్టుకతోనే మధుమేహం బారినపడిన జువెనైల్ డయాబెటిక్స్ రోగుల్లో మాత్రం ప్రభావం తీవ్రంగా ఉంటుంది. వారిలో శారీరక, మానసిక ఎదుగుదల సరిగ్గా ఉండదు. మెదడు ఎదుగుదల కూడా ఉండదు. పైగా రక్తంలో గ్లూకోజ్ స్థాయులు నియంత్రణలో లేకపోతే శరీరంలో అన్ని ప్రధాన అవయవాలు దెబ్బతింటాయి. కాబట్టి, జువెనైల్ డయాబెటిక్స్ చిన్నప్పటి నుంచే షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలి.జాగ్రత్త సుమా!తల్లిదండ్రుల్లో డయాబెటిస్ ఉంటే చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వారి పిల్లలకు కూడా షుగర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల వాళ్లు పిల్లలపట్ల మరింత జాగ్రత్త వహించాలి. తల్లిదండ్రుల్లో ఒకరికి డయాబెటిస్ ఉంటే 50శాతం, ఇద్దరికీ ఉంటే 75శాతం వరకు పిల్లల్లో కూడా మధుమేహం వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. దీనివల్ల కంటిచూపు దెబ్బతినే అవకాశం కూడా ఉంది.నలభై దాటితే..నలభై ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ కచ్చితంగా డయాబెటిస్ ొరీక్షలు చేయించుకోవాలి. ఇక దీర్ఘకాలంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లయితే ఆరునెలలకు ఒకసారి కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. డయాబెటిస్ రోగుల్లో ప్రాథమికంగా కంటి రెటీనా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా గ్లకోమా కారణంగా కంటి నరాలపై ఒత్తిడి పెరిగి చూపు దెబ్బతినే ముప్పు కూడా పొంచి ఉంటుంది. ఇంకా, మధుమేహ రోగుల్లో క్యాటరాక్ట్ (కంట్లో శుక్లాలు) అభివృద్ధి చెందే అవకాశమూ ఎక్కువే.రెటీనాపై షుగర్ ప్రభావండయాబెటిస్ ప్రభావంతో కంట్లో కీలక భాగమైన రెటీనా దెబ్బతింటుంది. అయితే ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు ఉండవు. రెండో దశలో కంట్లో కొన్ని రక్తనాళాలు లీక్ అవుతాయి. దీంతో కంట్లో ఏదో కదిలినట్టు ‘ఫ్లోటరస్’గా అనిపిస్తుంది. ఫలితంగా రెటీనాలోని ‘మాక్యులా’ వాపునకు గురై చూపు దెబ్బతింటుంది. దీన్నే మాక్యులార్ ఎడిమా అంటారు. చివరికి రెటీనా డిటాచ్‌మెంట్%ా% అంటే రెటీనా కంటిపొర నుంచి వేరుపడి చూపు పూర్తిగా పోతుంది.చికిత్సజిరెటీనా డిటాచ్‌మెంట్ అయినప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అయినప్పటికీ కంటిచూపు ఎంతమేరకు తిరిగి వస్తుందో కచ్చితంగా చెప్పలేం. అందువల్ల ప్రారంభ దశలోనే చికిత్స తీసుకోవడం ఉత్తమం.గ్లకోమాజికంటి లోపల ఒత్తిడి 17- 21 మిల్లీ మీటర్స్ ఆఫ్ మెర్క్యురీ ఉండాలి. అంటే కంటి టెన్షన్ ఆ మోతాదులో ఉండాలి. ఈ పరిమితికి మించి ఉంటే దాన్ని గ్లకోమా అంటారు.లక్షణాలుజి40 ఏండ్ల తర్వాత వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.గ్లకోమా వచ్చినవారు 3 నెలలకు ఒకసారి అద్దాలు మారుస్తుంటారు.చూపు క్రమంగా మందగిస్తుంది.పక్కన ఏం జరుగుతుందో కనిపించదు. కేవలం ఎదురుగా ఉన్నవి మాత్రమే చూడగలుగుతారు.కంటి నరం (ఆప్టిక్ నర్వ్) దెబ్బతింటుంది.చికిత్సజిగ్లకోమాను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఇప్పుడు ొంటి గ్లకోమా చికిత్స అందుబాటులో ఉంది.కా ్యటరాక్ట్జిమామూలు వారితో పోలిస్తే మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 40 ఏండ్ల వయసులోనే క్యాటరాక్ట్ (కంట్లో శుక్లాలు) రావడం సాధారణం. సకాలంలో సంబంధిత వైద్యులను కలిసి పరీక్షలు, సర్జరీ చేయించుకోవాలి. మధుమేహం గ్లకోమా సమస్య ఏర్పడుతుంది.

# మరణించిన 20 ఏళ్ల తర్వాత కొడుకు కలలోకొచ్చిన తండ్రి.. సమాధి తవ్విన కుటుంబ సభ్యులు.. ఊహించని షాక్

**లక్నో, జనవరి 15:** 20 ఏళ్ల క్రితం చనిపోయిన ఓ తండ్రి.. తన కొడుకుకి కలలో కనిపించాడు. ఆ కలలో తన సమాధి తీవ్ర దుస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిని బాగు చేయాలంటూ తన కుమారుడికి కలలో సూచించాడు. ఇలా పలుమార్లు.. అతడి కలలోకి తండ్రి వచ్చి తన సమాధి దుస్థితిపై ఆవేదన చెందడంతో.. ఈ విషయాన్ని కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్లాడు. దీంతో శ్మశానానికి చేరుకొని సమాధి తవ్వి చూశారు. అక్కడ కనిపించిన సీన్ చూసి వారంతా ఒక్క సారిగా షాక్‌కి గురయ్యారు.ఇంతకీ ఈ సంఘటన ఎక్కడ జరిగిందంటే.. ఉత్తరప్రదేశ్‌లో కౌశాంబి జిల్లాలోని దారానగర్‌లో ఈ సంఘటన గతేడాది అక్టోబర్‌లో చోటు చేసుకుంది. దారానగర్‌లో అక్తర్ సుభానీ నివసిస్తున్నారు. అతడి తండ్రి మౌలానా అన్సార్ అహ్మద్ దాదాపు 20 ఏళ్ల క్రితం మరణించాడు. అయితే అక్తర్ సుభానీ కలలోకి అతడి తండ్రి మౌలానా అన్సార్ అహ్మద్ తరచూ వచ్చే వాడు. ఆ క్రమంలో తన సమాధి పాడైపోయిందంటూ ఆ కలలో ఆవేదన వ్యక్తం చేసేవాడు. సమాధిలోకి నీళ్లు వచ్చి చేరుతోన్నాయని.. బాగు చేయాలంటూ తన కుమారుడితో మొరపెట్టుకొన్నాడు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘనంగా సంక్రాంతి వేడుకలు



**సంగారెడ్డి :** సంక్రాంతి సంబరాలను జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజులపాటు గ్రామాలలో కుటుంబాలు పిండి వంటలు, ఆటపాటలాడుతూ ఆనందంగా జరుపుకున్నారు. చిన్నారులు గాలిపటాలు ఎగరవేస్తూ, మహిళలు, యువతులు ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. మూడు రోజులపాటు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. చాలా రోజుల తర్వాత రావడంతో గ్రామాలు సందడిగా మారాయి.

# ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ఊరేగింపు



**సంగారెడ్డి :** మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీమణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాము ఆధ్వ ర్యంలో ఏనుగు అంబారిపై అయ్యప్ప స్వామి స్వర్ణాభరణాలు ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణం లోని సంజీవ నగర్ హనుమాన్ మందిరం లో జ్యోతి



ర్వాస్తు విద్యాపీఠం డా.మహేశ్వరశర్మ సిద్ధాంతిప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. పాతబ స్టాండ్ శ్రీనవరత్నాలయ దేవస్థానం వరకు కేరళవాయిద్యాలు మహిళల కోలాటం అయ్యప్ప స్వాముల ఆటపా టలతో వైభవంగా జరిగిన ఊరేగింపు మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, గౌరవ అధ్యక్షులు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి విశ్వనాధరావ్,శ్రీశైలం గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# పతంగులు ఎగరవేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు :** సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని తన నివాసంలో కుటుంబ సభ్యులు, మనుమలు, మనుమరాళ్లతో కలిసి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పతంగులు ఎగరవేశారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్రాంతి అంటే తెలుగు సంప్రదాయాలకు మూలం



**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పటాన్ చెరు మండలం చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో తన కుమారిడితో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పతంగులను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరదా వాతావరణంలో అహ్లాదకరంగా పిల్లలతో కలిసి పెద్దలు జరుపుకునే పండుగల్లో సంక్రాంతి ఒకటని ఆయన తెలిపారు. అల్లంత దూరాన ఎగిరే పతంగుల వలె రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# పరామర్శించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి

**కరీంనగర్:** ఆర్ ఎస్ ఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పూర్వ ప్రచారక్ చిట్టీ గోపాల్ రెడ్డి మరియు బొంగోని శ్రీధర్ గౌడ్ తండ్రి బొంగోని లక్ష్మయ్య కుటుంబ సభ్యులను హుస్నాబాద్ లో పరామర్శించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

# ప్రపంచంలోనే 3వ పెద్ద 'స్టార్టప్‌ల హబ్'గా భారతం

**(16 జనవరి "జాతీయ స్టార్టప్ దినోత్సవం" సందర్భంగా)**

అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో 3వ అతి పెద్ద 'స్టార్టప్‌ల హబ్(అంకుర కేంద్రం)'గా యువభారతం అవతరించడం హర్షదాయకం. ఒక సరి కొత్త ఆలోచనతో మొదలు పెట్టే వినూత్న వ్యాపార ప్రారంభ దశను స్టార్టప్ అని పిలుస్తారు. స్టార్టప్ అనే పదానికి అంకురార్పణ, ఉపారంభం, నాంది, శ్రీకారం, సమారంభం అనే అర్థాలు ఉన్నాయి. సాధారణంగా ప్రారంభ దశలో ఉన్న వాణిజ్య సంస్థలను స్టార్టప్‌లు లేదా అంకుర సంస్థలుగా పిలుస్తాం. స్టార్టప్‌లను ప్రారంభించడం అంత సులభమేమీ కాదు. మన వినూత్న ఆలోచనలు కార్యరూపం దాల్చడానికి కంపెనీ స్థాపన, నిధుల సేకరణ, మౌళిక వనరులు/వసతుల కల్పన, మానవ వనరులు, సరైన శ్రమ అవసరం అవుతాయి. 2023 నాటికే కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన 1,15,000 స్టార్టప్‌లు దేశవ్యాప్తంగా టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, ఆరోగ్య సంరక్షణ లాంటి రంగాల్లో ప్రారంభం కావడంతో రానున్న రోజుల్లో యువభారత స్టార్టప్‌ల ఎకోసిస్టమ్ మరింత పుంజుకోనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఆత్మ నిర్భర భారతానికి వెన్నెముక:**

"ఆత్మ నిర్భర భారత్" నిర్మాణానికి వెన్నెముక వలె అన్ని రంగాల్లో స్టార్టప్‌లు ప్రారంభం కావాలని 2022లో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భావించి ప్రారంభించిన 'జాతీయ స్టార్టప్ దినోత్సవం' ప్రతి ఏట 16 జనవరి రోజున నిర్వహించడం ఆనవాయితీగా మారింది. స్టార్టప్‌ల స్థాపనలు పుంజుకున్నపుడు దేశ ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ ఉపాధుల కల్పన, అంకుర సంస్థల ప్రగతి, స్వయం సమృద్ధ భారతం, ఆత్మనిర్భర భారత్, 2047 నాటికి వికసిత్ భారత్ కలల సాకారం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చొరవ తీసుకోవడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి.

**'స్టార్టప్ ఇండియా స్కీమ్' ప్రారంభం:**

దేశాభివృద్ధిలో స్టార్టప్‌ల అమూల్య పాత్రను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2016లోనే " స్టార్టప్ ఇండియా స్కీమ్"ను తీసుకురావడం జరిగింది. ఈ పథకం ద్వారా స్టార్టప్‌లకు సులభ రిజిస్ట్రేషన్ల వ్యవస్థ, పన్నుల్లో రాయితీలు, ఆర్థిక చేయూత, సులభ వ్యాపార విధానాలు, ఇన్నొవేషన్‌కు ఊతం ఇవ్వడం, పాలసీలను రూపొందించడం, పరిశ్రమలు–అకడమియా అనుసంధానాలు, ఇంక్యుబేషన్ మెంటర్‌షిప్ లాంటి పలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది. నేడు భారత్‌లో ఉన్న 1.15 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్‌లతో 100 యూనికార్న్స్, వివిధ రంగాలకు విస్తరణలు, మార్గ్ ప్లాట్‌ఫామ్, క్రెడిట్ గ్యారంటీ స్కీమ్, ఫండ్ ఆఫ్ ఫండ్స్ లాంటి ప్రోత్సాహక పథకాలు తీసుకురావడం సంతోషదాయకం. నేటి జాతీయ స్టార్టప్ దినోత్సవ వేదికగా పరిశోధనలకు ప్రేరణ, గ్రామీణాభివృద్ధి దిశగా స్టార్టప్‌ల స్థాపనలు, అంతర్జాతీయ సహకారం, టెక్నాలజీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అనువైన వాతావరణ కల్పన, డిజిటల్ రంగంలో సానుకూల మార్పులు లాంటి అత్యవసర సౌకర్యాలు సత్వరమే అందుబాటులోకి తేవాలని కోరుకుందాం. యువ భారత్ అంటే స్టార్టప్‌ల పర్యాయపదంగా నిలవాలని ఆశిద్దాం. ప్రతి ఒక్క స్టార్టప్, వినూత్న ఆలోచన ప్రగతికి వేసిన మరో ముందడుగు అని భారత యువత నమ్మాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# ప్రజలు, ప్రకృతి సహకారంతో కైట్ ఫెస్టివల్

- **ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు**
- **బీఆర్ఎస్ యువ నాయకులు మాదిరి పృథ్వీరాజ్**
- **ఘనంగా ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్**





**పటాన్ చెరు :** ప్రకృతి సహకరించడం, ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనడం వల్ల గతం కంటే భిన్నంగా ఈ సారి కైట్స్ ఫెస్టివల్ విజయవంతమైందని బీఆర్ఎస్ యువ నాయ కులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో– ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరిం చుకొని మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానం లో ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్ ఫెస్టివల్ నిర్వహిం చారు. ఈ కైట్ ఫెస్టివల్ లో పట్టణ ప్రజలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కైట్ ఫెస్టివల్ లో పాల్గొన్నవారికి నిర్వాహకులు పతంగులను అందజేశారు. కైట్ ఫెస్టివల్ లో విజేతలుగా నిలిచిన వారికి నగదును బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎండీఆర్ ఫౌండేషన్ కో– ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ... అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ పతంగుల పండగలో పాల్గొనడం చాలా ఆనందాన్ని కలిగించి ందన్నారు. యువత పెడదారిన పడకుండా ఈ కైట్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పతంగులు ఎగరవేసేందుకు ప్రకృతి కూడా ఎంతగానో సహకరించిందని వివరించారు. మకరరాశిలో ప్రవేశించిన సూర్యుడు ప్రజలందరిపై చల్లని చూపును ప్రసాదించాలని కోరారు. దక్షిణాయనం పూర్తయ్యి ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభం అయిందన్నారు. మకర సంక్రాంతితో ప్రారంభమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పండగలను ఇదే ఉత్సాహంతో నిర్వహించుకుందామని అన్నారు. అందుకు తగిన శక్తిని ప్రసాదించాలని ఆ సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నానని ఆయన ఆకాంక్షించారు. అలాగే కైట్ ఫెస్టివల్ చూడడానికి వచ్చిన ప్రజలకు అక్కడ ఏర్పాటు చేసిన స్టేజి పాటలు ఎంతగానో అలరించాయి. ఫెస్టివల్ లో పాల్గొనడానికి, వాటిని వీక్షించేందుకు చుట్టుపక్కల ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల శ్రీధర్ చారి, ఎండీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పూర్వ ప్రచారక్ చిట్టి గోపాల్ రెడ్డి మరణం బాధాకరం



**కరీంనగర్:** రాష్ట్రీయ స్వయం సేవక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పూర్వ ప్రచారక్ చిట్టి గోపాల్ రెడ్డి గారి మరణం బాధాకరం. హుస్నాబాద్ లో వివేకానంద విద్యా నికేతన్ విద్యాలయాన్ని స్థాపించి ఎందరికో విద్యను అందించిన ఆదర్శప్రాయుడు గోపాల్ రెడ్డి గారు. ఉమ్మడి జిల్లాలో ఎందరినో అధ్యాపకులుగా, జర్నలిస్టులుగా తీర్చిదిద్దిన మహనీయుడు. గతంలో నక్సలైట్ల ప్రాబల్యమున్న హుస్నాబాద్ లో వారి బెదిరింపులను లెక్క చేయకుండా ఆర్ఎస్ఎస్ శాఖలను నెలకొల్పి హిందూ జాతీయవాదాన్ని పెంపొందించడంలో, సమాజాన్ని చైతన్యం చేయడంలో అవిశ్రాంతంగా కృషి చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండే గోపాల్ రెడ్డి గారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి అయోధ్య కరసేవలో పాల్గొనేందుకు అత్యధిక మందిని పంపించారు. హిందూ ధర్మ రక్షణ కోసం నిరంతరం పరితపించే గోపాల్ రెడ్డి గారు మరణం తీరని లోటు. గోపాల్ రెడ్డిగారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుడిని వేడుకుంటున్నా.

# సంక్రాంతి పండగంటే..పందాలేనా ..!

సంక్రాంతి క్రమంగా కళావిహీనం అవుతుందా అన్న ఆందోళన కలుగుతోంది. పందాలు, తాగుడు, జూదాలు ఇవే సంక్రాంతి అన్నట్లుగా పండగలు సాగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఏటా వివిధ రకాల పందాలు యధావిధిగా సాగాయి. కోడి పందాలు,జూదాలు సాగాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ లో సైతం మద్యం ఏరులై పారింది. మటన్ చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఏటేటా సంక్రాంతికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కోళ్లు, గొర్లు, మేకల పెంపకం తగ్గడంతో పాటు ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. పంటలు, జంతువుల పెంపకంపై ఆసక్తి తగ్గుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా సొంతంగా వ్యాప్యారం చేసుకోవాలన్న స్పృహ కోల్పోతున్నారు. దీంతో తినేవారు ఎక్కువై..ఉత్పత్తి చేసే వారు తగ్గుతున్నారు. ఈ రంగంలో ఉపాధికి అవకాశాలు ఉన్నా..యువత దృష్టి సారించడం లేదు. ఇదిలావుంటే ప్రజల్లో మాత్రం సంక్రాంతి జోష్ తగ్గలేదు. ప్రతి ఒక్కరూ గ్రామాలకు తరలారు. దీంతో తెలుగు పల్లెలు సందడిగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. సొంతవాహనాలు రోడ్డెక్కాయి. అయినా రైల్ళు, బస్సుల్లో చోటు దొరకలేదు. ప్రైవేట్ వాహనాదారులు బాగా సంపాదించారు. సంక్రాంతి తెలుగువారి పెద్ద పండగ. పండగ సందడితో ప్లలెలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. సంక్రాంతి అంటే రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగి మంటలు, పిండి వంటలు సందడిగా కనిపించింది. సంక్రాంతి పండగ సంప్రదాయ కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, గ్రామీణ క్రీడలకు నెలవు. ఇటువంటి సరదాల పండగలో వేల కోట్ల రూపాయలు చేతులు మారే భయంకర జూదం ఏటికేడు కొత్త పుంతలు తొక్కుతూ స్థిరపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి జూదాలతో కలగలపి ఉన్న కోడిపందాలకు పాలకులు అండదండగా నిలవడం,పలువురు ప్రత్యక్షంగా పాల్గొనడం, నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా గోదావరి జిల్లాల్లో ఇది అధికంగా కనిపిస్తోంది. కోర్టు ఆర్డర్లు, పోలీస్ ఆంక్షలు ఏవీ పనిచేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఆనవాయితీ మరింత జోరుగా కొనసాగడం ఆవేదనకు గురి చేస్తుంది. కోర్టు ఆదేశాలు, చట్టాలు, పోలీస్ నిఘా ఇవేవీ భారీ జూదానికి అడ్డు కాకపోవడం ఆశ్చర్య పరుస్తున్నది. సంక్రాంతి అనగానే స్ఫురణకు వచ్చేవి కోడి పందేలు. అక్కడక్కడ ఎడ్ల, పొట్టేళ్ల, గుర్రాల ఇత్యాది పందేలూ నిర్వహిస్తారు. సంప్రదాయాల పేరిట నిర్వహించే ఈ పందేల కేంద్రంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలే ప్రధానంగా నిలుస్తు న్నాయి. చీట్ల పేక, గుండాట దగ్గర నుంచి అత్యాధునిక కేసినో వరకు జూద క్రీడలదే హవా. రెండు మూడు రోజుల్లో కోట్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండడంతో ఏటా వీటిపై నిర్వాహకులకు అధిక మక్కువ చూపుతున్నారు. ఈయేడు కూడా యధావిధిగానే ఇలాంటివన్నీ సాగాయి. కోడి పందేలనగానే టక్కున గుర్తుకొచ్చేవి గోదావరి జిల్లాలు. కోడి పందేలకు రాజధానిగా భీమవరం విరాజిల్లుతుండగా ఆ సంప్రదా యాన్ని మరోమారు ఈ యేడు కూడా కొనసాగించారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఇలాంటి పందాలను తెరచాటుగా నడిపించాయి. ఎక్కడో మారుమూలన రహస్యంగా జరిగే పందేలు రానురాను జాతీయ, రాష్ట్ర రహదారుల మీదికొచ్చేశాయి. కొన్ని చోట్ల నగర, పట్టణ నడుబొడ్డున ఎలాంటి భయం లేకుండా పందేలు నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే బరులు క్రికెట్ స్టేడియాలను తలపింపజేసాయి. పెద్ద హీరోల సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లకు ఎంత మాత్రం తీసిపోవడం లేదు. సినిమా సెట్టింగ్‌లను మించిన వైభోగం కోడి పందేల బరుల వద్ద కనిపించిది. ఎకరాలకు ఎకరాల్లో నిర్వహించే పందేల వీక్షకుల కోసం గ్యాలరీలు, ఎల్ఇడి స్క్రీన్లు, రాత్రిపూట పందేల నిర్వహణ కోసం మిరుమిట్లు గొల్పే ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసారు. పందెం రాయుళ్ల సౌకర్యార్థం జిఎస్‌టి, ఇడి, ఐటి వంటి ఇబ్బందుల్లేకుండా స్పాట్ క్యాష్ విధానం, బ్లాక్ మనీ చెలామణి వంటి సదుపాయాలు పుష్కలంగా అమల్లోకి వచ్చాయి. ఎక్కడెక్కడి నుంచో ఈ పందాలను చూసి సరదా తీర్చుకునే వారు సైతం సొంత వాహనాలు వేసుకుని ఆయా ప్రాంతాల్లో తిష్టవేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ ముందస్తు ఒప్పందాలు యధావిధిగానే సాగాయి. హోటళ్లు నిండిపోయాయి. పూర్తిగా వ్యాపారాం సజావుగా సాగింది. ఇదంతా కోట్లల్లో ఉంటుందంటే నమ్మగలమా అని అనుమానాలు కలుగుతున్నాయి. పందాలలో పాల్గొనే వారు ఆస్తుల తనఖా, బంగారు ఆభరణాల తాకట్టు సౌలభ్యం కూడా అందుబాటులోకి రావడం మరో పరాకాష్ట. ఇంత యధేచ్ఛగా జూదం బరితెగించినా, ఏటా దీని విస్తృతి పెరుగుతున్నా అడ్డుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన జూదం విలువెంతో వెలకలట్టడం కష్టమే. రూ. ఐదారు వేల కోట్లకు పైమాటేనన్నది ఆరి తేరిన కన్స్‌ల్టెన్సీల, ఆన్‌లైన్ బెట్టింగ్ ఏజెన్సీల మాట. ఆ అంచనా కూడా తక్కువేనని, అంతకు నాలుగైదు రెట్లని చెప్పేవారూ కూడా ఉన్నారు.సంక్రాంతి జూదంలో ఆస్తులు, డబ్బు పోగొట్టుకొని అప్పుల పాలైన, వీధిన పడ్డ కుటుంబాలనేకం ఏటా కనబుడుతున్నా వారిలో పరివర్తన రావడం లేదు. జూదంతోనే ఆగట్లేదు. మద్యం వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుంది. ఈ ముసుగులో అక్రమ, నాసిరకం మద్యం విచ్చలవిడిగా ఏరులై పారింది. సారాపై నిషేధం ఉన్నా కాపుసారా కోడి పందేల బరులను ముంచెత్తింది. జూదాలకు తోడు మందు, ఉక్క లేనిదే బరులవద్ద అడుగు పడలేదు. జిల్లాలు, రాష్ట్రాలు దాటి కార్లలో సైతం వచ్చి కోడి పందేల్లో పాల్గొంటున్నారంటే అది ఎంతకు దారితీస్తుందో అన్న భయాందోళనలు కూడా కనిపిస్తున్నాయి.

# తొలిసారి 400 కంటే ఎక్కువ స్కోర్.. పురుషుల రికార్డ్ బ్రేక్ చేసిన భారత మహిళల జట్టు



భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 2025 జనవరి 14న రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో జరిగిన మూడో వన్డేలో ఐర్లాండ్ మహిళల జట్టుతో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళలు తొలిసారి 400ం స్కోరును సాధించారు. ఆ క్రమంలో ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీక్ రావల్ అద్భుతమైన సెంచరీలతో భారత జట్టును 50 ఓవర్లలో 435/5 భారీ స్కోరుకు తీసుకెళ్లారు. ఈ స్కోరు భారత క్రికెట్ చరిత్రలో, పురుషులు, మహిళలు ఇద్దరూ వన్డేల్లో సాధించిన అత్యధిక జట్టు స్కోరుగా నిలవడం విశేషం.రికార్డుగా మారిన 435/5 స్కోర్‌దీంతో ఇది భారత క్రికెట్ చరిత్రలో మహిళల జట్టుకు వచ్చిన మొదటి 400ం స్కోరుగా నిలిచింది. ఈ క్రమంలో స్మృతి మంధాన (135), ప్రతీక్ రావల్ (154) పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ చేసి ఐర్లాండ్ జట్టు ముందు చాలా పెద్ద లక్ష్యాన్ని ఉంచారు. స్మృతి మంధాన 80 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో 135 పరుగులు చేయగా, ప్రతీక్ రావల్ 129 బంతుల్లో 20 ఫోర్లు, 1 సిక్సర్‌తో తన మొదటి వన్డే సెంచరీని 154 పరుగులుగా మార్చుకుంది.ఇద్దరూ కలిసి మొదటి వికెట్‌కు 233 పరుగుల భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేశారు. ఇది భారత మహిళల జట్టులో అత్యంత పెద్ద భాగస్వామ్యం. రిచా ఘోష్ కూడా మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఆమె 42 బంతుల్లో 59 పరుగులు చేసి కీలకంగా జట్టుకు మద్దతు ఇచ్చింది. మొత్తం మీద భారత మహిళలు 48 ఫోర్లు, 9 సిక్సర్లతో 435/5 స్కోరును నమోదు చేసి ఐర్లాండ్ జట్టును పరాభవం చేసేందుకు ఒక గొప్ప అవకాశాన్ని సిద్ధం చేసుకుంది.భారత్ పురుషుల రికార్డు బ్రేక్ఈ రికార్డ్ సందర్భంగా భారత పురుషుల జట్టు స్కోర్ గురించి చూస్తే 2011లో వెస్టిండీస్‌పై చేసిన 418/5 పరుగులను మాత్రమే చేసింది. కానీ ఇప్పుడు భారత మహిళల జట్టు 435/5 స్కోర్ చేసి పురుషుల రికార్డ్ బ్రేక్ చేసి సరికొత్త రికార్డు సృష్టించారు. 2011లో సేహ్వాగ్ అద్భుతమైన డబుల్ సెంచరీ చేసి ఈ మ్యాచ్‌లో ఆకట్టుకున్నారు. ఇప్పుడు భారత మహిళల జట్టు తన ప్రతిభను చూపిస్తూ 400ం స్కోరు సాధించడాన్ని ప్రేక్షకులు ఎంతో ప్రశంసి స్తున్నారు. దీంతోపాటు అనేక మంది క్రీడాభి మానులు గ్రేట్ అంటూ సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేస్తున్నారు.మహిళల వన్డేలో అత్యధిక స్కోర్లు ఇవేభారత మహిళల జట్టు ఇప్పుడు వన్డేలో అత్యధిక స్కోరు సాధించిన జట్లలో నాలుగో స్థానంలో నిలి చింది.భారత మహిళల జట్టుకు పెరుగుతున్న క్రేజ్ఈ రికార్డుతో భారత మహిళల జట్టు తన స్థాయిని మరోసారి పెంచుకుంది. ఇది ఆడుతున్న ప్రతి మహిళలకు గొప్ప ప్రోత్సాహాన్ని ఇవ్వడంతో పాటు క్రికెట్‌లో మహిళల కృషి ఎలా విజయవంతం కావచ్చో అందరికీ చూపించారని చెప్పవచ్చు.

# బీసీసీఐ కన్నెర.. పేమెంట్లలో కోత.. ఫ్యామిలీకి నో ఛాన్స్.. ఆటగాళ్లకు కఠిన నిబంధనలు





స్వదేశంలోనూ, విదేశంలోనూ దారుణంగా విఫలమవుతూ వరుస పరాజయాలు ఎదుర్కొంటున్న టీమిండియా కొరడా ఝుళిపించేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో ఓటమి, స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో వైట్‌వాష్, ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 1-3తో ఓటమి నేపథ్యంలో బీసీసీఐ రంగంలోకి దిగింది. ఆటగాళ్లను గాడిలో పెట్టేందుకు కఠినతరమైన నిబంధనలు రూపొందించింది. శనివారం బీసీసీఐ నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. రోహిత్ , కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లతో పాటు హెడ్ కోచ్ గంభీర్ కూడా బీసీసీఐ షాక్ ఇవ్వనున్నట్టు సమాచారం.

టీమిండియా ఆటగాళ్లు విదేశీ పర్యటనలకు వెళు _న్న సమయంలో వారి భార్యలను కూడా తీసుకెళ్లవచ్చని బీసీసీఐ 2019లో అనుమతిని ఇచ్చింది. అలా అనుమతివ్వడం వల్ల ఆర్థిక భారంతో పాటు ఆటగాళ్ల ప్రదర్శన కూడా ప్రభావితమవుతున్నట్టు బీసీసీఐ భావిస్తోంది. అందువల్ల ఇకపై ఏ విదేశీ పర్యటనకు భార్యలను తీసుకెళ్లే అనుమతిని ఇవ్వకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుందట. ఇకపై ఏదైనా టోర్నీ కోసం భారత జట్టు 45 రోజుల పాటు విదేశంలో ఆడితే అందులో కేవలం 14 రోజులు మాత్రమే కుటుంబ సభ్యులను బీసీసీఐ అనుమతిస్తుందట. సదరు పర్యటన తక్కువగా ఉంటే కుటుంబ సభ్యులను కేవలం 7 రోజులు మాత్రమే అనుమతి లభిస్తుందట.

జట్టులోని ప్రతి ఒక్కరూ ఇకపై టీమ్ బస్‌లోనే ప్రయాణించాలని కూడా బీసీసీఐ హుకుం జారీ చేసిందట. ఆటగాళ్ల లగేజీ 150 కేజీలకు మించి ఉంటే దానికి బీసీసీఐ అదనపు ఛార్జీలను చెల్లించదట. ఆటగాళ్లే వ్యక్తిగతంగా చెల్లింపులు చేసుకోవాలట. అలాగే హెడ్ కోచ్ గంభీర్ స్వేచ్ఛకు కూడా బీసీసీఐ కత్తెర వేయనుందట. గంభీర్ వ్యక్తిగత మేనేజర్ ఇకపై వీఐపీ బాక్స్‌లో కూర్చోవడానికి కుదరదని, జట్టు బస చేసిన హోటల్‌లో ఉండడం, జట్టుతో పాటు బస్సులో ప్రయాణించడం కుదరదని బీసీసీఐ తేల్చి చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. అలాగే ఆటగాళ్ల ప్రదర్శనను బట్టి జీతాలను చెల్లించే విధానాన్ని కూడా బీసీసీఐ పరిశీలిస్తోందట. సరిగ్గా ఆడని ఆటగాళ్ల జీతంలో కోత విధించాలని బీసీసీఐ అనుకుంటోందట.

# మోకాళ్లతో తిరుమల మెట్లెక్కిన నితీష్ కుమార్ రెడ్డి.. మొక్కు తీర్చుకున్న యంగ్ సెన్సేషన్





ఇటీవల ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టి దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న వైజాగ్ కుర్రాడు, యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి తిరుమల శ్రీవారి దర్శనానికి హాజరయ్యాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాడు.

మోకాళ్లతో తిరుమల మెట్లెక్కిన నితీష్ కుమార్ రెడ్డి.. మొక్కు తీర్చుకున్న యంగ్ సెన్సేషన్..

ఇటీవల ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టి దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న వైజాగ్ కుర్రాడు, యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి తిరుమల శ్రీవారి దర్శనానికి హాజరయ్యాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాడు. అలిపిరి నుంచి కాలినడక మార్గంలో వెళ్లిన నితీష్ కుమార్.. మోకాళ్ల పర్వతం నుంచి మోకాళ్లపై నడుస్తూ మెట్లెక్కాడు. తన మొక్కును తీర్చుకున్నాడు. కాలి నడక మార్గంలో మంగళవారం (జనవరి 14) తిరుమల చేరుకున్న నితీష్‌కు టీటీడీ పాలకవర్గం ఘనస్వాగతం పలికింది. నితీష్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో నితీష్ బ్యాట్‌తో అదరగొట్టాడు. ఈ సిరీస్ లో భారీగా పరుగులు సాధించిన టాప్ బ్యాటర్ల జాబితాలో ఒకడిగా నిలిచాడు. అంతేకాదు మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొని సెంచరీ సాధించాడు. ఆ క్రమంలో పలు రికార్డులను కూడా నెలకొల్పాడు. ఆసీస్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన నితీష్‌కు వైజాగ్‌లో ఘన స్వాగతం లభించింది. అభిమానులు భారీ ఎత్తున చేరుకుని నితీష్‌కు స్వాగతం పలికారు.

21 ఏళ్ల ఈ ఆల్‌రౌండర్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కూడా సత్తా చాటడానికి ఉవిళ్లూరుతున్నాడు. సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ అయిన నితీష్ బంతితో కూడా టీమిండియాకు సేవలు అందించనున్నాడు. ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న ఇంగ్లండ్ పర్యటనకు కూడా నితీష్ వెళ్లబోతున్నాడు. ఈ పర్యటనలో భాగంగా ఇంగ్లండ్‌తో టీమిండియా 5 టీ-20 మ్యాచ్‌లు, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడబోతోంది.

# సెంచరీలతో చెలరేగిన స్మృతి, ప్రతీకా.. 304 రన్స్ తేడాతో భారత్ భారీ విక్టరీ



రాజ్‌కోట్: భారత మహిళల క్రికెట్ జట్టు వన్డేల్లో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఐర్లాండ్‌తో రాజ్‌కోట్‌లో జరిగిన మూడవ వన్డేలో 304 రన్స్ తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. గతంలో ఐర్లాండ్‌పైనే 2017లో 249 రన్స్ తేడాతో నెగ్గింది ఇండియా. అయితే ఇవాళ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత జట్టు.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 435 రన్స్ చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్ సెంచరీలు చెలరేగారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 233 రన్స్ జోడించారు.స్టాండ్ ఇన్ కెప్టెన్ స్మృతి మంధాన.. వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసింది. 70 బంతుల్లోనే ఆమె సెంచరీ కొట్టింది. 80 బంతుల్లో ఆమె 135 రన్స్ చేసింది. మంధాన ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. మరో ఓపెనర్ ప్రతీకా రావల్.. వన్డేల్లో తొలి సెంచరీ చేసింది. 129 బంతుల్లో ఆమె 154 రన్స్ చేసి ఔటైంది. 12 పరుగుల వద్ద మంధాన ఇచ్చిన క్యాచ్‌ను కీపర్ క్రిస్టినా వదిలేసింది.ఇక ఆ తర్వాత స్మృతి తన పవర్ హిట్టింగ్‌తో చెలరేగింది.భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఏ దశలోనే పోరాట స్ఫూర్తిని ప్రదర్శించలేదు. వరుసగా ఆ జట్టు వికెట్లను కోల్పోయింది.

# త్వరలో 10 రూపాయల రీఛార్జ్.. ట్రాయ్ కొత్త రూల్ మేరకు..



భారతదేశంలో 2 సేవలను ఉపయోగించే వినియోగదారుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఈ వినియోగదారుల సంఖ్య దేశవ్యాప్తంగా 150 మిలియన్లను అధిగమించింది. అయితే ఈ వినియోగదారులకు తరచూ ఎదురయ్యే సమస్య అనవసరమైన డేటా చార్జీల కారణంగా అధిక ఖర్చులతో కూడిన రీఛార్జ్ ప్లాన్లను చేసుకోవడం. ఈ విషయంపై టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు 2వినియోగదారులకు మాత్రమే అవసరమైన సేవల కోసం తక్కువ ధరలకే ప్లాన్స్ అందించడమే లక్ష్యం.ట్రాయ్ కొత్త మార్గదర్శకాలుఇటీవల వినియోగదారుల కోసం కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. ఈ మార్పులు ఆపరేటర్ల ద్వారా సరసమైన రీఛార్జ్ ప్లాన్లను ప్రారంభించడం కోసం అవసరమైన శాశ్వత మార్పులను అందిస్తాయి. ప్రస్తుతం ముఖ్యంగా వాయిస్ కాల్స్, %బామీ% సేవలపై ఆధారపడే వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ రీచార్జ్ వినియోగంలో అధిక ధరలను చెల్లించాల్సి వస్తుంది. ఈ వినియోగదారులు తరచూ లేదా 4డేటా అవసరం లేకున్నా కూడా ఆర్థికంగా ఎక్కువ ధర ప్లాన్లను కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీంతో ఈ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 24, 2024న ఈ కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది.రూ. 10 రీఛార్జ్ ప్లాన్ కూడా..ఈ క్రమంలో టెలికాం ఆపరేటర్లు వీరి కోసం కొత్త ప్లాన్లలను అమలు చేయాలని టెలికాం సంస్థలను ట్రాయ్ ఆదేశించింది. కానీ ఆయా సంస్థలు ఇంకా ఈ మార్పులను అమలు చేయలేదు. ఈ క్రమంలో జనవరి చివరి వారం నుంచి ఈ మార్పులు అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. చేసిన మార్పులలో ముఖ్యమైనదేంటంటే వినియోగదారులకు రూ. 10 నుంచి ప్రారంభమయ్యే రీఛార్జ్ ప్లాన్లను అందించాలి. దీంతో టెలికాం ఆపరేటర్లు తమ సొంత నిర్ణయం ప్రకారం టాప్ అప్ వోచర్‌లను జారీ చేయాలి. వాటి ధర వినియోగదారులకు అనుకూలంగా ఉండాలి. ఆన్‌లైన్ వృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ రీఛార్జ్ సిస్టమ్‌ను తొలగించాలని నిర్ణయించింది. దీంతో వినియోగదారులు రీఛార్జ్ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసుకోవచ్చు.365 రోజుల చెల్లుబాటుతో స్పెషల్ వోచర్ఇప్పటికే ఉన్న స్పెషల్ టారిఫ్ వోచర్ మరో కీలకమైన మార్పు జరిగింది. మునుపటి 90 రోజుల చెల్లుబాటును ఇప్పుడు 365 రోజులకు పొడిగించింది.

దీని ద్వారా వినియోగదారులు ఒక సంవత్సరపాటు అంగీకరించే ప్లాన్‌ను ఉపయోగించుకోవచ్చు. ఇది దీర్ఘకాలిక కేటాయించిన సేవలు అవసరమయ్యే వినియోగదారుల కోసం ఉద్దేశించినది. అలాగే ఈ మార్పు వినియోగదారులకు ప్రత్యేకంగా ఉంటుంది. డేటా కోసం చెల్లించే అవసరం లేకుండా కేవలం వాయిస్, సేవలను అందించడానికి మాత్రమే ఉద్దేశించబడింది.మార్గదర్శకాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. కానీ టెలికాం కంపెనీలు ఈ మార్పులను అమలు చేయడానికి కొన్ని వారాలు పట్టే అవకాశం ఉంది. 2025 జనవరి చివరి నాటికి ఈ సరసమైన రీఛార్జ్ ప్లాన్లు మార్కెట్లోకి రానున్నాయి.


# ఈ కారణంతో వేల మందిని తొలగిస్తున్న మెటా.. ఉద్యోగుల ఆగ్రహం..

ప్రముఖ టెక్ సంస్థ మెటా పనితీరు తక్కువగా ఉందని వేల మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. దీంతో అనేక మంది ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, మరికొంత మంది వ్యాపార నిపుణులు మాత్రం విమర్శలు చేస్తున్నారు.

ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృ సంస్థ అయిన మెటా దాదాపు 3600 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. కంపెనీ తన అంతర్గత మెమోలో ఈ విషయాన్ని పేర్కొంది. ఈ ఉద్యోగులందరూ వారి పేలవమైన పనితీరు కారణంగా తొలగించబడుతున్నట్లు వెల్లడించింది. మార్క్ జుకర్‌బర్గ్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల కంపెనీ ఉద్యోగులలో దాదాపు 5 శాతం మంది ప్రభావితమవుతారు. సెప్టెంబర్ డేటా ప్రకారం మెటాలో దాదాపు 72,400 మంది ఉద్యోగులు ఉన్నారు. మార్క్ జుకర్‌బర్గ్ ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ మెరుగైన ప్రతిభ ఉన్న కొత్త వ్యక్తులు కంపెనీలో చేరతారని అన్నారు.ఉద్యోగుల అసంతృప్తిఈ నేపథ్యంలో తొలగించిన ఉద్యోగులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తీసుకున్న సమయంలో తెలియలేదా వారి టాలెంట్ అని ప్రశ్నిస్తున్నారు. ఆకస్మాత్తుగా తొలగింపు చేస్తే ఎలా అని ఇంకొంత మంది అడుగుతున్నారు. మళ్లీ తీసుకోనున్న కొత్త వారు కూడా బాగా పనిచేస్తారని గ్యారెంటీ ఇస్తారా అని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగుల జీతాలు పెరిగే సమయంలో ఇలా ఏదో ఒక కారణం చెప్పి తొలగింపులు చేస్తున్నారని మరికొంతమంది అంటున్నారు. ఈ నిర్ణయంపై పలువురు వ్యాపార నిపుణులు కూడా పలు రకాల అభిప్రాయాలను వ్యక్త పరుస్తున్నారు. మరోవైపు వీరి స్థానంలో కంపెనీ కొత్త వారిని నియమించు కుంటామని తెలిపింది.దీనికి ముందు ఈ కంపెనీలో కూడా..ఒక్క మెటాలోనే కాదు అమెరికన్ కంపెనీలలో పనితీరు ఆధారిత తొలగింపులు సర్వ సాధారణంగా మారాయి. గత వారం మైక్రోసాఫ్ట్ కూడా తన ఉద్యోగులలో 1 శాతం మందిని తొలగించింది. ఈ వ్యక్తులందరినీ పేలవమైన పనితీరు జాబితాలో చేర్చింది. కంపెనీలో నిర్వహణ స్థాయిని పెంచాలని, పేలవమైన పనితీరు కనబరిచే ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది. డోనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారానికి కొన్ని రోజుల ముందు మెటాలో ఉద్యోగుల తొలగింపుల చర్చ తెరపైకి వచ్చింది. రిపబ్లికన్ నాయకులతో మార్క్ జుకర్‌బర్గ్ సాన్నిహిత్యం కొంతకాలంగా పెరుగుతోంది. ట్రంప్‌తో విందు సమావేశం, మెటా ప్రజా వ్యవహారాల అధిపతిగా రిపబ్లికన్‌ను చేర్చడంతో ఈ సాన్నిహిత్యం వెలుగులోకి వచ్చింది.తనిఖీ కూడా..గత వారం జుకర్‌బర్గ్ అమెరికాలో కంపెనీ వాస్తవ తనిఖీ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం సంప్రదాయవాదుల నుంచి చాలా విమర్శలను ఎదుర్కొంది. ఈ కార్యక్రమం కింద కంపెనీ తన ప్లాట్‌ఫామ్‌లో వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారాన్ని వాస్తవంగా తనిఖీ చేసేది. కానీ సంప్రదాయవాదులు తమ గొంతులను సెన్సార్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్త వ్యవస్థ కింద ఎలాన్ మస్క్ యాజమాన్యంలోని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో చేసినట్లుగా మెటా వినియోగదారులు తమ పోస్ట్‌లకు సందర్భాన్ని కూడా యాడ్ చేసుకోవచ్చు. ఆ క్రమంలో కంపెనీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో కంటెంట్ మోడరేషన్ నియమాలను కూడా సడలించింది.



# కొనసాగుతున్న లాభాలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..



సోమవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ స్టాక్ మార్కెట్లు క్రమంగా కోలుకుంటున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు మంగళవారం లాభాలను ఆర్జించాయి. బుధవారం కూడా అదే ధోరణిలో సాగుతున్నాయి.సోమవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ స్టాక్ మార్కెట్లు క్రమంగా కోలుకుంటున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు మంగళవారం లాభాలను ఆర్జించాయి. బుధవారం కూడా అదే ధోరణిలో సాగుతున్నాయి. ఇండెక్స్‌లో హెవీ వెయిట్ షేర్లు లాభపడుతుండడం సూచీలపై సానుకూల ప్రభావం చూపిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో సాగుతున్నాయి మంగళవారం ముగింపు (76, 499)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 400 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ స్థిరంగా కొనసాగుతోంది. 400 పాయింట్లకు పైగా లాభపడి 76, 901వ గరిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10: 30 గంటల సమయంలో 310 పాయింట్ల లాభంతో 76, 809 వద్ద కొనసాగుతోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మెగా హీరోకి తప్పని పైరసీ కష్టాలు.. లోకల్ ఛానల్‌లో ప్రసారం అయిన 'గేమ్ ఛేంజర్'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం



కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది.

# మోహన్‌బాబు వర్సిటీ వద్ద ఉద్రిక్తత.. మంచు మనోజ్‌కు నో ఎంట్రీ



**అమరావతి :** ప్రముఖ నటుడు మోహన్‌బాబు రెండో తనయుడు మంచు మనోజ్ ఇవాళ తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకీ భార్య మౌనికతో కలిసి చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి సతీసమేతంగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మనోజ్ దంపతులకు ఆయన అభిమానులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం అభిమానులతో కలిసి ఊరేగింపుగా మోహన్‌బాబు వర్సిటీకి బయలుదేరారు. వర్సిటీకీ మంచు మనోజ్ వస్తున్నారన్న సమాచారంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు.వర్సిటీకి చేరుకున్న మనోజ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నందున లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పడంతో మనోజ్ వెనుదిరిగి నేరుగా నారావారిపల్లెకు చేరుకున్నారు. అక్కడ భార్య మౌనికతో కలిసి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. మంత్రితో ఏం చర్చించారన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. గత కొన్ని రోజులుగా మంచు కుటుంబంలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

# అనుష్క శెట్టి 'ఘాటి'లో తమిళ నటుడు.. ఫస్ట్ లుక్ రిలీజ్

అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శు భాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే మూవీలో కీలక పాత్రలో నటిస్తున్న పాత్రను




పరిచయం చేసింది. ఈ సినిమాలో తమిళ నటుడు విక్రమ్ ప్రభు కీ రోల్ పోషిస్తుండగా ఆయన బర్త్‌డే సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ సినిమాలో విక్రమ్ దేసి రాజు అనే పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది.ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది.


# 'గేమ్ ఛేంజర్' రన్‌టైంతో నేను సంతృప్తిగా లేను : శంకర్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్.ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రొటీన్ తిప్పికొట్టారు.

# '90స్ మిడిల్ క్లాస్ బయోపిక్'కి సీక్వెల్.. హీరో ఎవరంటే.!

గత ఏడాది 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చ్యున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను




నిర్మించబోతున్నాడు.తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం ౘ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు.

# మోహన్‌బాబు వర్సిటీ వద్ద మళ్లీ ఉద్రిక్తత.. ఎట్టకేలకు తాత, నాయనమ్మ సమాధుల వద్ద నివాళి



**అమరావతి :** ప్రముఖ నటుడు మోహన్‌బాబు తనయుడు మంచు మనోజ్ బుధవారం సాయంత్రం మరోసారి తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకీ రావడంతో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి .మంచు మనోజ్ భార్య మౌనికతో కలిసి మధ్యాహ్నం మోహన్‌బాబు వర్సిటీకి రాగా పోలీసులు అడ్డుకుని అనుమతి నిరాకరించారు. కోర్టు ఆదేశాలు ఉన్నందును లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో మనోజ్ నారావారిపల్లెకు వెళ్లి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. అనంతరం రంగంపేటలో జరిగిన పశువుల పండుగ జల్లుకట్టును తిలకించారు.మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద పోలీసుల లాఠీఛార్జ్‌మూడో గేటు నుంచి యూనివర్సిటీ లోపలికి వెళ్లిన మంచు మనోజ్‌మనోజ్‌ను అడ్డుకున్న బౌన్సర్లు.. గేటు దూకి లోపలికి వెళ్లే ప్రయత్నం చేసిన మంచు మనోజ్ సిబ్బందిసాయంత్రం మరోసారి అనుచరులు, బౌన్సర్లతో వర్సిటీకి వెళ్లగా మరోసారి పోలీసులు అడ్డుకున్నారు. ఒక దశలో ఇరువురు బౌన్సర్లు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. తన తాత , నాయనమ్మ సమాధుల వద్దకు వెళ్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని మంచు మనోజ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.కొద్దిసేపు అనంతరం పోలీసులు అనుమతి ఇవ్వడంతో మనోజ్ దంపతులు బందోబస్తు మధ్య తాత, నాయనమ్మ సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పించారు.

# సంక్రాంతి వేళ.. కరీంనగర్ ఆలయాలను సందర్శించిన బ్రహ్మానందం

కరీంనగర్ : టాలీవుడ్ కమెడియన్ బ్రహ్మానందం సంక్రాంతి పండుగ వేళ కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు బ్రహ్మానందం. ఈ సందర్భంగా ఆయా ఆలయాల పూజారులు బ్రహ్మానందంను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.నిన్న జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బ్రహ్మానందం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఇక ఇవాళ గిద్దెపేరుమాండ్ల ఆలయాన్ని సందర్శించారు. ఈ



సందర్భంగా విఘ్నేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ పూజారి శంకర శర్మ.. బ్రహ్మానందం చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.కరీంనగర్‌లోని తమ బంధువుల ఇంటికి.. సంక్రాంతి పండుగకు వచ్చినట్లు బ్రహ్మానందం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయాలను కూడా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆయా ఆలయాల్లో బ్రహ్మానందం కనిపించే సరికి స్థానికులు షాక్‌కు గురయ్యారు. బ్రహ్మానందంతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు కరీంనగర్ వాసులు ఆసక్తి చూపారు.

# తెర వెనుక బాలయ్య కష్టమిది.. 'డాకు మహారాజ్' మేకింగ్ వీడియో చూశారా!




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డాకు మహారాజ్ వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు.సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్‌తో థియేటర్లలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి తర్వాత మరో బ్లాక్ బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు బాలయ్య. అయితే ఈ సినిమా కోసం బాలయ్య ఎంత కష్టపడ్డాడో తెలుపుతూ చిత్రబృందం మేకింగ్ వీడియోను విడుదల చేసింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861